ప్రజాశక్తి

మంగళవారం 24 జూన్ 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణ, చిత్రంలో ఎంపి శివనాథ్ తదితరులు

దుర్గగుడి అభివద్ధికి ప్రణాళిక

మంత్రి ఆనం, ఎంపి కేశినేని

ప్రజా శక్తి - విజయవాడ సిటీ : దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు మరింత మెరుగైన సేవలను అందించడంతోపాటు దీర్ఘకాలిక అభివద్ధి ప్రణాళికలను అమలు చేస్తూ 2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మంత్రి ఆనం, ఎంపి శివనాథ్... ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్ దేవస్థానం ఈఈ లు తదితరులతో సోమవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల గురించి అధికారులు మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కుమ్మరిపాలెం సెంటర్ నుంచి ఆలయానికి అనుసంధానంగా ఘాట్ రోడ్డు ఏర్పాటు ,క్యూ లైన్ల ఆధునీకరణ,వాహనాల పార్కింగ్, ప్రసాదాల పోటు, అన్నప్రసాద కేంద్రం, కేశఖండనశాల, వెయిటింగ్ హాల్, రెస్ట్ రూమ్స్, ఎస్కలేటర్లు మరియు లిఫ్టుతదితర అభివద్ధి పనులను శాశ్వతంగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు, రాంబాబు, సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ బీ పాండురంగారావు, రిటైర్డ్ ఇంజనీర్ నారాయణమూర్తి పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఆనం రామనారాయణ దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు.

109 అంశాలతో ప్రధాన అజెండా

- అధికార, విపక్షాలు సన్నద్ధం
- నేడు విఎంసి కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన మంగళవారం జరగనున్న నేపథ్యంలో అధికార, విపక్షాలు తమ తమ అస్త్రాలతో సన్నద్ధమయ్యాయి. ఈనెల 13న జరగాల్సిన కౌన్సిల్ సమావేశం అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం నేపథ్యంలో ఈనెల 24కు వాయిదాపడిన విషయం తెలిసిందే. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి సభ్యులు, అధికారులు సిద్ధమయ్యారు. కౌన్సిల్ అజెండాలోని ప్రతిపాదనలు, అలాగే సభ్యులడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి మేయర్, కమిషనర్ ఆయా విభాగాల ఉన్నతాధికారులతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించి సన్నద్ధమయ్యారు. అలాగే అటు అధికార వైసిపి, ఇటు ప్రధాన ప్రతిపక్షం టిడిపి, సిపిఎం వేర్వేరుగా తమ తమ సభ్యులతో సమావేశాలు నిర్వహించి, అజెండా అంశాలపై చర్చించారు. కౌన్సిల్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చారు. 109 అంశాలతో ప్రధాన అజెండా, 110 నుంచి 148 వరకు సప్లమెంటరీ అజెండా, అలాగే 88(కె) కింద మరో ఆరేడు అంశాలు, ఇవి కాకుండా సమావేశం జరిగే సమయంలోనే అత్యవసరం పేరుతో మరికొన్ని అంశాలను అధికార వైసిపి తీసుకొచ్చే అవకాశం లేకపోలేదు.

సీన్ రివర్స్



మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో అటు అధికార వైసిపి, ఇటు ప్రధాన ప్రతిపక్షం టిడిపి మధ్య పలు అంశాలపై తీవ్రమైన చర్చ దారితీయడమే గాక, పలు అంశాలపై సీన్ రివర్స్ అయ్యే అవకాశం లేకపోలేదు. గడిచిన సాధారణ ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న రాజకీయ మార్పు నేపథ్యంలో అత్యంత ముఖ్యమైన అంశాలపై కూడా కనీసంగా చర్చించకుండానే, మొక్కుబడిగా అన్నట్లుగా అజెండాపై మా మా అని సమావేశాలను ముగించుకుంటూ ఎవరి వ్యవహారాలు వారు చక్కబెట్టుకుంటూ వస్తున్న పరిస్థితి నెలకొంది. కానీ ఈసారి అధికార దన్నుతో టిడిపి ఎమ్మెల్యేల సూచనలు, సలహాలతో అజెండాలోకి తీసుకొచ్చిన పలు అంశాలపై అధికార వైసిపి తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. అవసరమైతే అజెండాలోని పలు అంశాలను ఆమోదం తెలపకుండా వాయిదా లేక రద్దు చేయాలనే ఆలోచనకు అధికార వైసిపి ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. సుమారు 20 అంశాలపై వైసిపి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఇదే రీతిలో ప్రజలపై మోపుతున్న భారాలు, విఎంసికి నష్టం చేకూర్చే, ప్రజా వ్యతిరేక పలు అంశాలు, మంజూరు కావాల్సిన నిధులు, ఉద్యోగ, కార్మిక సమస్యలు తదితర పలు అంశాలపై అధికార వైసిపిని, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపిని ఇరుకున పెట్టే విధంగా కౌన్సిల్ అజెండాపై నిలదీయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు ఇప్పటికే సిద్ధమయ్యారు. ముఖ్యంగా వాంబేకాలనీలోని ఎక్సెల్ ప్లాంట్ వద్ద మినీ ఆర్టీసి బస్టాండ్ కోసం మంజూరు చేసిన స్థలంలో హోల్‌సేల్ చేపల మార్కెట్‌కు కేటాయించాలని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తీసుకొచ్చిన ప్రతిపాదనపై కౌన్సిల్‌లోని అధికార వైసిపి, సిపిఎం సభ్యులే గాక, ఆపార్టీల నేతలు భగ్గుమంటున్నారు. ఈ అంశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే ప్రసకే లేదని అధికార వైసిపి సభ్యులు బాహాటంగానే వ్యతిరేకిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అవసరమైన మినీ బస్టాండ్, టెర్మినల్ కోసం ఎక్సెల్ ప్లాంట్ వద్ద ఉన్న స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కౌన్సిల్‌లో ఆమోదింప చేశారు. ప్రజావసరాలకు విరుద్ధంగా చేపలమార్కెట్ కోసమంటూ ప్రస్తుత ఎమ్మెల్యే 125 అంశం కింద తీసుకొచ్చిన దానిపై వైసిపి, సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పలువురు టిడిపి నేతలు సైతం ఎమ్మెల్యే వైఖరిని తప్పుపడుతున్నట్లు తెలిసింది. అలాగే తూర్పు నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్యశాల వద్ద ఉన్న ఫీడర్ రోడ్డులో ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను సైతం వైసిపి, సిపిఎం వ్యతిరేకిస్తున్నాయి. ఇరుకైన రోడ్డులో ఫుడ్ కోర్టు ఎలా ఏర్పాటు చేస్తారని, దీనికి నిధులు ఎక్కడ నుంచి

(మిగతా 2లో)

వైసిపి 'యువత పోరు'

విజయవాడ, మచిలీపట్నంలో ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా) : కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని పలువురు వైసిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రూ.3 వేల చొప్పున నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వైసిపి యువజన విభాగం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం విజయవాడ, మచిలీపటన్నం ధర్నా చౌక్‌లలో 'యువత పోరు' పేరుతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి నేతలు మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు వాటిని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో అసలు బడ్జెట్ ఉందా లేదా, హామీలు నెరవేర్చగలమా లేదా



విజయవాడలో

అని లేకుండా నోటికొచ్చిన హామీలు ఇచ్చేసి అధికారంలో కి వచ్చాక భయమేస్తోందని మాట మారుస్తున్నారని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలేదన్నారు. విద్యార్థుల ఫీజు ఎగ్గొట్టిన ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు నిలిచిపోతారని అన్నారు. విశాఖపట్నంలో యోగా పేరుతో వందల కోట్లు ఖర్చు పెట్టిన చంద్రబాబు.. ఆ డబ్బును యువత ఫీజులకు విడుదల చేసుంటే విద్యార్దులు కష్టాల నుండి కొంత మేర గట్టెక్కేవారన్నారు. గిన్నిస్ రికార్డు కోసం యోగ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రభుత్వం యువతకు నిరుద్యోగ భృతి మాత్రం ఇవ్వడంలేదన్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో వైసిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎలు మల్లాది విష్ణు, మొండితోక జగన్ మోహన్ రావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీశైలజా రెడ్డి, వైసిపి నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య పాల్గొన్నారు. మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి పేర్ని కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లాల్లోని ఆయా నియోజకవర్గాల నుండి వచ్చిన వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మచిలీపట్నంలో





సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నుండి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ధ్రువపత్రాలు స్వీకరిస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, ఎస్‌పి ఆర్.రాజశేఖరబాబు

కలెక్టర్లు, సిపి, ఎస్‌పిలకు అవార్డులు

వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ధృవీకరణ పత్రాలు ప్రదానం చేసిన సిఎం, డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - విజయవాడ, అర్బన్, కలెక్టరేట్ (కృష్ణా) : యోగాంధ్రలో ప్రజలు భాగస్వాములను చేయడంలో, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంలో అత్యుత్తమ ప్రతిభ చూపినందుకుగాను ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు డాక్టర్ జి.లక్ష్మీశ, డి.కె.బాలానీ, అలాగే ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, కృష్ణాజిల్లా ఎస్‌పి ఆర్.గంగాధరరావు అవార్డులను అందుకున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ నుండి వారు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ధృవీకరణ పత్రాలను అందుకున్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాలో అనేక రకాలైనటువంటి నైపుణ్యాలను ప్రదర్శించి చేసినందుకుగాను ముఖ్యంగా కష్ణా నది నీటి ప్రవాహంలో ఫ్లోటింగ్ బోట్లో యోగాసనాలు వేసి ప్రపంచ రికార్డు సాధించినందుకుగాను సిఎం, డిప్యూటీ సిఎంల నుండి అవార్డు అందుకున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. అంతేగాక త్రికోణాసనపై కూడా సమర్ధవంతంగా యోగా నిర్వహించి ప్రతిభ చూపినందుకు, ప్రజలను ఎంతో ప్రోత్సహించినందుకుగాను ఈ అవార్డు అందజేసినట్లు తెలిపారు. అలాగే యోగాంధ్రలో భాగంగా కూచిపూడి నత్య భంగిమలో యోగా కార్యక్రమం నిర్వహించినందుకుగాను సిఎం, డిప్యూటీ సిఎం కలెక్టర్ బాలాజీ, ఎస్‌పి గంగాధరరావులను అభినందించారు.



వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-విజయవాడ : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం హెచ్చరించింది. బదిలీల్లో సోషల్ ఇంక్రిమెంట్ అమలు చేయాలని, రేషనలైజేషన్ పాటించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోరుతూ విజయవాడ అర్బన్ పరిధిలోని వార్డు సచివాలయ వందలాది మంది ఉద్యోగులు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కొద్ది సేపు నిరసన తెలిపి, అనంతరం నగర కమిషనర్‌కు వినతిపత్రం అందజేయడానికి వెళ్లగా, ఆయన అందుబాటులో లేనందున ఉద్యోగులు నిరాశతో వెనుదిరిగారు. అంతకు ముందు జిపిఆర్ఎస్ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగుల సంఘం తరుపున వినతిపత్రం అందజేసినుట్ల ఉద్యోగులు మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో నగరంలోని ఆయా సచివాలయాల పరిధిలోని వందలాదిమంది ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - మైలవరం : ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొని ఓ యువకుడు మరణించాడు. ఈ సంఘటన ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పుల్లూరు మూలకురిడి సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. సేకరించిన వివరాలు ప్రకారం.. దాసులపాలెం గ్రామానికి చెందిన నాగారపు రాకేష్ (17) మోటార్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. స్నేహితుడు నరెడ్ల నవీన్‌తో కలిసి రాకేష్ ఆదివారం మైలవరం నుండి ద్విచక్ర వాహనంపై దాసులపాలం వెళ్తుండగా మూలకురిడి సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో రాకేష్ అక్కడికక్కడే మరణించాడు. నవీన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మతుని బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విపత్తు నిర్వహణ ప్రణాళిక భేష్

ఎన్‌డిఎంఎ అధికారుల బృందం

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్‌టీఆర్ జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక అన్ని విధాలా బాగుందని.. ప్రణాళిక నవీకరణలో అధికార యంత్రాంగం కషి ప్రశంసనీయమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఎ) సీనియర్ అధికారుల బంద సభ్యులు పేర్కొన్నారు. ఎన్‌డీఎంఎ జాయింట్ అడ్వైజర్ ఎన్.ప్రకాష్, అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్ అభినవ్ వాలియాలు సోమవారం జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఏవో డీఎంఫ్ విజయకుమారి, పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు పాల్గొన్నారు.

వరుణుడు దోబూచులాట

●తగ్గని ఎండల తీవ్రత ●ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - వత్సవాయి : వరుణుడు రైతులతో దోబూచులాడుతున్నాడు. గత నెలలో కురిసిన అకాల వర్షాలు రైతులను పంటల సాగుకు సిద్ధం చేశాయి. కానీ వర్షాలు ఆశపెట్టి పోతున్నాయి. తొలకరి ముందుగా పలకరించడంతో రైతులు ఎంతో ఆశపడి దుక్కులు దున్ని విత్తనాలు వేశారు. అప్పుడప్పుడు పడుతున్న వర్షాలకు కొందరు రైతులు పత్తి విత్తనాలు విత్తారు. అయితే ఇంకా ఎండలు తగ్గకపోవడంతోపాటు సరిగా వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

వేసవిని తలపిస్తున్న ఎండలు..

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. ఈ ఎండలకు తోడు ఉక్కపోత కూడా రైతులను కలవరపెడుతోంది. వర్షాలు పడకపోవడంతో నేలలో తేమ ఆవిరైపోయి విత్తిన విత్తనాలు మొలకెత్తవని రైతులంటున్నారు ఎండల ప్రభావంతో కొందరు రైతులు విత్తనాలు వేయటానికి ఆసక్తి చూపడం లేదు.



వర్షాకాలం ప్రారంభమై దాదాపు 15 రోజులైంది. రైతులందరూ తమ పొలాలను దుక్కులు దున్ని పంట సాగుకు సిద్ధం చేసి పత్తి విత్తనాలు వేశారు. అయితే ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అన్నదాతలకు ముందు గొయ్యి, వెనుక నుయ్యి అన్న చందంగా తయారైంది. బోరు బావుల కింద రైతులు నారుమడులు సిద్ధం చేశారు. ఈ ఏడాది జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో వరి 7350 హెక్టార్లు, పత్తి 7800 హెక్టార్లు, మిర్చి 7000 హెక్టార్లు, మొక్కజొన్న 80 హెక్టార్లలో సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు.

కరకట్ట అభివద్ధి, ట్రాఫిక్ ఇబ్బందుల తొలగింపునకు కృషి

ఎంపి శివానాథ్, ఎంఎల్ఎ గద్దె

ప్రజాశక్తి-విజయవాడ : తూర్పు నియోజకవర్గం కష్ణలంక ప్రాంతంలోని ప్రజలు జాతీయ రహదారిని దాటేందుకు ప్రజల పడుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు తెలిపారు. సోమవారం ఉదయం కష్ణలంకలోని రాణి గారి తోట, సత్యం గారి హెూటల్, అమెరికన్ హాస్పటల్ వద్ద జాతీయ రహదారిని దాటేందుకు ప్రజల పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ సోమవారం పరిశీలించారు. ఎన్.హెచ్.ఎ.ఐ , ఇరిగేషన్, వి.ఎం.సి అధికారులతో మాట్లాడి చేపట్టాల్సిన పనుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జాతీయ రహదారి దాటేందుకు కష్ణలంక ప్రజల పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక దష్టి పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే రాణిగారితోట, అమెరికన్ హాస్పటల్ ప్రాంతాల్లో వెహికల్ అండర్ పాస్ నిర్మిస్తామన్నారు. అలాగే 21వ డివిజన్ ఆర్చి రోడ్డు చివర కరకట్ట వద్ద రిటైనింగ్ వాల్ నుంచి రామలింగేశ్వరరావు నగర్ వరకు కరకట్టపై వాకింగ్ ట్రాక్ అభివద్ధి చేస్తామన్నారు ఈకార్యక్రమంలో ఎన్.హెచ్.ఎ.ఐ పి.డి విద్యాసాగర్, ఎన్.హెచ్. విజయవాడ ఈ.ఈ సంజీవ్ రాయుడు, ఇరిగేషన్ ఎస్.ఈ. మోహన్‌రావు, ఈ.ఈ రవికిరణ్, డి.ఈ. గోపినాథ్, వి.ఎమ్.సి. సి.సి.పి సంజయ్, అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్, ఎ.సి.పి మోహన్ బాబు పాల్గొన్నారు.



పుస్తకాలు, పలకలు వితరణ

ప్రజాశక్తి - కంచికచర్ల : స్థానిక అంబేద్కర్ కాలనీలోని మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు కె ఫణీంద్ర రూ.50 వేల విలువైన నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులను తాను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకు వితరణగా ఇచ్చారు. ఎంఈఓ బి బాలాజీ చేతులు మీదుగా సోమవారం విద్యార్థులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ దాత అని ఫణీంద్రను అభినందించారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT AVANIGADDA
E.P. NO. 03/2023 IN O.S. NO. 172/2016

Between :
Boddu Venkateswara Rao ... Plaintiff /DHR
Vs
D1) Sykam Sri Hari
D2) Sykam Gouramma
D3) Sykam Peddopu @ Nagaraju
D4) Sykam Sri Hari
.... Defendants / JDR

D3 : Sykam Peddodu @ Nagaraju, S/o Sri Hari, Hindu, 25 years, R/o Salem Palem Village, Koduru Mandal, Krishna District, Avanigadda, JCJC.

పై నెంబరు గల E.P. లో 3వ జెడిఆర్ అయిన సైకం పెద్దోడు @ నాగరాజు అయిన మీకు సదరు ఇ.పి.లో ఆర్డర్ 21, రూల్22 నోటీసు నిమిత్తం చివరిసారిగా ది. 26-6-2025 నాటికి వాయిదా అయివున్నది. సదరు వాయిదారోజున మీరు స్వయంగా గానీ, మీ తరఫు ప్లీడరుగారి ద్వారా గానీ సదరు పై కోర్టునందు ఉదయం 10-30 గ.లకు హాజరయి మీకు గల ఆక్షేపణలు తెలియపరచగలరు. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు. శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం సదరు ఇ.పి. సమను ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 26-6-2025

స్థలం : అవనిగడ్డ,
తేది : 26-6-2025

ఇట్లు
శ్రీ చిట్టిప్రోలు వెంకట కృష్ణప్రసాద్,
న్యాయవాది, అవనిగడ్డ.
ఫోన్ : 8978720736

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/డైరెక్టర్స్/ప్రమోటర్స్: 1(ఏ) మెస్సర్స్ ఇంటెగ్రల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 54-20/6-17ఏ, గ్రౌండ్ ఫ్లోర్, హౌస్ నెం. 35, II లేన్, కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ-520008. **1(బి) శ్రీ పి. శ్రీధర్ రావు (మేనేజింగ్ డైరెక్టర్),** డి.నెం. 54-20/6-17ఏ, గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం. 35, II లేన్, కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ-520008. **1(సి) లేట్ శ్రీ పి శేషగిరిరావు (డైరెక్టర్),** ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టపరమైన వారసులు, డి.నెం. 54-20/6-17ఏ, గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం. 35, II లేన్, కనకదుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ-520008. **హామీదారులు: 2(ఎ) శ్రీమతి లింగం భవాని,** భర్త: ఎల్. సుధాకర్ (హామీదారు), డోర్ నెం. 59ఏ-16-29/3, భద్రయ్య నగర్, ఎన్.టి.ఆర్ సర్కిల్ దగ్గర, పటమట, విజయవాడ-520010. **2(బి) శ్రీమతి గోగినేని శోభ,** భర్త: జి. రామ నాథ బాబు, ఫ్లాట్ నెం. 101, బి.ఎస్.ఎన్.ఎల్ కార్యాలయం ఎదురుగా, సూర్య రెసిడెన్సీ, అగ్రహారం, ఏలూరు-534002. **2(సి) శ్రీ వి. సుబ్రహ్మణ్యేశ్వర రావు,** డోర్ నెం. 23ఏ-3-38, రామచంద్రరావుపేట, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎదురుగా, ఏలూరు, పశ్చిమ గోదావరి-534002. **2(డి) శ్రీమతి వి. ప్రేమలత,** భర్త: సుబ్రహ్మణ్యేశ్వర రావు, డోర్ నెం. 23ఏ-3-38, రామచంద్రరావు పేట, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఎదురుగా, ఏలూరు, పశ్చిమ గోదావరి-534002. **లేట్ పెద్దు శ్రీనివాసరావు (డైరెక్టర్) గారి ఆస్తి, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు: ఎ. శ్రీమతి పెద్దు మల్లిక,** భర్త: లేట్ పెద్దు శ్రీనివాస రావు, ఫ్లాట్-1, 2వ అంతస్తు, శ్రీపతి అపార్ట్‌మెంట్, 3వ లేన్, భారతీనగర్, విజయవాడ-520008. **బి. శ్రీమతి పెద్దు మల్లిక,** భర్త: లేట్ పెద్ద శ్రీనివాస రావు, డి.నెం. 40-25-19/6, ఫ్లాట్ నెం.1, మొదటి అంతస్తు, బాలాజీ టవర్, కోగంటివారి వీధి, పటమట, విజయవాడ-520010. **సి. శ్రీ పెద్దు సద్భావ్,** తండ్రి: లేట్ పెద్దు శ్రీనివాస రావు, డి.నెం. 40-25-19/6, ఫ్లాట్ నెం.1, మొదటి అంతస్తు, బాలాజీ టవర్, కోగంటివారి వీధి, పటమట, విజయవాడ-520010. **డి. మిస్ పెద్దు శ్రీనిధి,** తండ్రి: లేట్ పెద్దు శ్రీనివాస రావు, డి.నెం. 40-25-19/6, ఫ్లాట్ నెం. 1, మొదటి అంతస్తు, బాలాజీ టవర్, కోగంటివారి వీధి, పటమట, విజయవాడ-520010. **ఇ. శ్రీమతి పెద్దు శేషమాంబ,** భర్త: పెద్దు శేషగిరిరావు, డి.నెం. 54-20/6-17ఏ, గ్రౌండ్ ఫ్లోర్, ఇంటి నెం. 35, II లేన్, కనక దుర్గ గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ-520008.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి మెస్సర్స్ ఇంటెగ్రల్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-12-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.12-03-2024** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఈ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఈ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఈ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 28-12-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

విక్రయించబడే స్థిరాస్తుల వివరణ:

ఆస్తి-1: విజయవాడ, పటమట లంక, కోగంటివారి వీధి, సర్వే నెం. 71/1, డి.నెం. 40-25-19/4, బాలాజీ టవర్స్, మొదటి అంతస్తు, నివాస ఫ్లాట్ విస్తీర్ణం 2115 చదరపు అడుగులు, 129.50 చదరపు గజాల అవిభక్త మరియు పేర్కొనబడని స్థలం వాటా శ్రీ పెద్దు శ్రీనివాస రావు గారి పేరున కలదు. **ఉత్తరం:** బృందావనం అపార్ట్‌మెంట్, **దక్షిణం:** గ్రీన్ మెడోస్, **తూర్పు:** అరుణ రెసిడెన్సీ, **పడమర:** రోడ్డు. **స్థలం హద్దులు: ఉత్తరం:** కె. అచ్చమ్మ గారి ఆస్తి, **దక్షిణం:** కాకర్ల వాణీ కుమారి ఇతరులకు విక్రయించిన ఆస్తి, **తూర్పు:** మిగిలిన స్థలం మరియు కాకర్ల వాణీ కుమారి ఇతరుల ఆస్తి, **పడమర:** 30 అడుగుల రోడ్డు. **ఆస్తి-2:** విజయవాడ, గురునానక్ నగర్ కాలనీ, ఎల్.పి. నెం. 324/78, సర్వే నెం. 460/1, డి.నెం. 54-20/4-2ఏ, నివాస ఖాళీ స్థలం విస్తీర్ణం 574.88 చదరపు గజాల నివాస ప్లాట్ నెం. 38 శ్రీ పెద్దు శ్రీనివాస రావు గారి పేరున కలదు. **ఆస్తి హద్దులు: ఉత్తరం:** లేఅవుట్ ప్రకారం 33 అడుగుల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 49 పి. వెంకట్రామయ్య గారి ఆస్తి, **తూర్పు:** శ్రీమతి గురుదీప్ కౌర్, ప్లాట్ నెం. 39, **పడమర:** లేఅవుట్ ప్రకారం 40 అడుగుల రోడ్డు.

తేది: 13-06-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

109 అంశాలతో ప్రధాన ప్రధాన అజెండా

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొస్తారంటూ టిడిపి వైఖరిని వైసిపి, సిపిఎం తప్పుపడుతున్నాయి. విఎంసికి కోట్లాది రూపాయలు రాబడి వచ్చే హోర్డింగ్స్ నిర్వహణలో పలు ప్రయివేటు ఏజెన్సీలు, విఎంసి నడుస్తున్న వివాదం నేపధ్యంలో రేట్లు ఫిక్ చేసే అంశంపై చర్చకు దారితీసే అవకాశం ఉంది. అలాగే ప్రజలపై భారాలు మోపే ఆస్తి పన్ను పెంపు సర్వేను వెంటనే నిలుపుదల చేయాలని, వీధి వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్న వైనం, విద్యుత్ వినియోగదారులకు ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుపై నగరంలో నిలుపుదల చేస్తూ తీర్మానం చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ పట్టు పట్టనున్నట్లు తెలిసింది. కార్మికులను భర్తీ చేయాలని, వందల కోట్ల నిధులు మంజూరు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ప్రజలపై పడుతున్న వివిధ భారాలు, ప్రభుత్వం నుంచి మంజూరు కావాల్సిన వందల కోట్ల నిధులు, కుంటుపడుతున్న నగరాభివృద్ధి తదితర అంశాలపై ఈసారి కౌన్సిల్‌లో తీవ్ర స్థాయిలో చర్చలు జరిగే అవకాశం ఉంది.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
మంగళవారం 24 జూన్ 2025

మాదక ద్రవ్యాలపై ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : సమాజంలో మాదక ద్రవ్యాల చలామణిపై ప్రత్యేక నిఘా అవసరం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి పేర్కొన్నారు అవసరమైతే ప్రజల భాగస్వామ్యం కూడా తీసుకుని సమాచారాన్ని ఎప్పటికప్పుడు రాబట్టడం ద్వారా వినియోగం అరికట్టవచ్చన్నారు. ఈ ప్రక్రియలో సమాచారం ఇచ్చిన పౌరుల వ్యక్తిగత వివరాలు రహస్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. కృష్ణాజిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కోర్టు నుండి మొదలుకొని జిల్లా కోర్టు సెంటర్, బస్టాండ్ మీదుగా తిరిగి జిల్లా కోర్టు వరకు నిర్వహించారు. ర్యాలీలో కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి, ఇతర ఉన్నత న్యాయమూర్తులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు సెంటర్లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పిల్లల ప్రవర్తన విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులు గమనించాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై చెడు మార్గంలో పయనిస్తున్న యువతను గుర్తించి



అవగాహన కల్పిస్తూ మానవహారంగా ఏర్పడిన దృశ్యం

రీహాబిటేషన్ సెంటర్‌లో కౌన్సెలింగ్ నిర్వహించి మరల సాధారణ స్థితికి తీసుకురావచ్చన్నారు. సమాజంలో అక్రమ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలని అన్నారు. ప్రజలు మాదకద్రవ్యాల నిల్వలు, వినియోగం సమాచారం తెలిసిన యెడల 1972కు సమాచారం అందించి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా సంస్థ అధికారి, సీనియర్ సివిల్ జడ్జ్ రామకృష్ణయ్య, ఇతర ఉన్నతాధికారులు న్యాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న నాయకులు, మహిళలు

కలుషిత తాగునీటితో అవస్థలు

ప్రజాశక్తి - కోడూరు : కోడూరు మండలం మందపాకల గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 500 కుటుంబాలకు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామంలో ఉన్న చెరువు కలుషిత నీరుతో ఆకుపచ్చ రంగు కలిగి ఉండి వాడకానికి కూడా పనికి రాకుండా మారిందని మా గ్రామానికి తాగునీరు వచ్చేలా స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని నాలుగు రోజులు కాకుండా రెండు రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీళ్లు అందించాలని, చెరువులో కలుషిత నీటిని తొలగించి కాలువల ద్వారా వచ్చే మంచినీటిని నింపి చెరువు నుండి పైప్‌లైన్ ద్వారా ఫిల్టర్ చేసి ఇవ్వాలని మహిళలు కోరుతున్నారు. చింత కోళ్ల గ్రామానికి వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయించి ఇవ్వాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు మహిళలు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, గీత కార్మిక సంఘం నాయకులు ఆవుల బసవయ్య, బూర సుబ్రహ్మణ్యం , మహమ్మద్ కరీముల్లా, రమాదేవి, రాజ శేఖరు, వేణుగోపాలరావు, పోలా బత్తిన మోహన్ రావు, శీలం నారాయణ రావు, భవాని, దాసరి సౌరిబాబు, సుధాకర్, పేరే సంతోషమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాడిగడప కొత్త కమిషనర్ నజీర్ బాధ్యతలు

ప్రజాశక్తి - కంకిపాడు : తాడిగడప మున్సిపల్ కొత్త కమిషనర్‌గా ఎస్కే నజీర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నజీర్ ఇంతకు ముందు ఏపీ సెక్రటేరియట్లో పని చేశారు.



స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణకు రెండు గ్రామాలు ఎంపిక

ప్రజాశక్తి ఉయ్యూరు : మండలంలో రెండు గ్రామాలు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025కు ఎంపికైనట్లు ఎం పీడీవో శేషగిరిరావు తెలిపారు. మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025 మండలస్థాయి కమిటీ సమావేశము నిర్వహించారు. ఎంపీడీ వో అధ్యక్షతన జరిగిన ఈసమావేశములో ఆయన మాట్లాడుతూ మండలంలో పెద ఓగిరాల, ఆకునూరు గ్రామాలు ఎంపికైనాయని, గ్రామాల్లో పారిశుద్య పరిస్థితి, పచ్చద నం పెంపు, శుద్దమైన త్రాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాల లు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపరచడానికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఎంఈవో-2 సుధాణి, డిప్యూటీ ఎంపీడీవో కో టేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ వెంకటేశ్వరరెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్ బేబీ సరోజి ని, ఏపీఎం అమరేశ్వరరావు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలని నిరసన

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక న్యూ గుడ్‌మెన్ పేట కాలనీలో మున్సిపల్ మంచినీటి కుళాయిలలో మురుగునీరు వస్తున్నదని సోమవారం సి.పి.యం పట్టణ కార్యదర్శి ఆర్.సి.పి.రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్‌మెన్ పేటలోని న్యూ కాలనీలో మంచినీళ్ళు మురుగు నీటితో కలసి రావడంతో ఈ ప్రాంత ప్రజలకు అంటువ్యాధులు ప్రబలే అవకాశం వుందన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు లంకా సురేంద్ర, యెస్సయ్య, వార్డు ప్రజలు ఏసుమణి, లిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దృశ్యం

స్థలం ఆక్రమించుకో... సొమ్ము చేసుకో...

ప్రజాశక్తి - గన్నవరం : కొండగట్టుపై స్థలం ఆక్రమించు.. అందులో రేకుల షెడ్డు కట్టు.. తర్వాత లక్షల రూపాయలకు అమ్ముకుని సొమ్ము చేసుకో.. ఇదీ కొంతకాలంగా ముస్తాబాద్‌లో జరుగుతున్న పరిస్థితి. ముస్తాబాద్ బేవరేజెస్ గోదాము దగ్గర్లో ఉన్న కొండగట్టు ప్రభుత్వ స్థలం. ఇప్పటికే కొంతమంది గట్టుపై ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్నారు. మరికొందరు హద్దులు వేసుకున్నారు. కొంతమంది వ్యక్తులు ఒక పథకం ప్రకారం కొండగట్టు మీద రెండు సెంట్లు నుంచి మూడు సెంట్ల వరకు ఆక్రమించి చదును చేస్తున్నారు. అందులో తాత్కాలికంగా రేకుల షెడ్లు నిర్మించేసి ఈ స్థలం మాదే అని బోర్డు పెట్టేస్తున్నారు. కొద్దిరోజుల తర్వాత బేరం పెట్టి మూడు లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు అన్ని సొమ్ము చేసుకుంటున్నారు. మూడు నెలలుగా కొంతమంది వ్యక్తులు ఆక్రమణలు చేయడం అమ్ముకోవడం జరిగిందని స్థానికులు చెప్పారు. కొనుగోలు చేసిన వ్యక్తులు ఇల్లు కట్టుకున్న తర్వాత రోడ్డు ఇతర సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఆక్రమణ చేసి అమ్ముకున్న వ్యక్తులు మాత్రం డబ్బులతో జల్సాలు చేస్తున్నారని చెప్తున్నారు. ఇలాంటి ఆక్రమణలు, అక్రమాలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.



ఆక్రమించిన స్థలంలో కట్టడాలు

ఆక్రమించుకొని అమ్ముకునే వారి వల్ల నిజమైన పేదలకు తీరని అన్యాయం జరుగుతుందని అంటున్నారు. పేదలు ఎవరైనా సెంటు ఆక్రమించి ఇల్లు వేస్తే అధికారులు వచ్చి పీకేస్తున్నారు. కానీ ఒక పథకం ప్రకారం ఆక్రమణలు చేసి అమ్ముకుంటున్న వారి జోలికి మాత్రం పోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. నిజం చెప్పాలంటే వారికి కొంతమంది రాజకీయ నాయకుల ప్రోత్సాహం కూడా ఉందని అంటున్నారు. గ్రామంలో ఇంటి స్థలం లేని పేదలు ఇంకా ఉన్నారన్నారు. రెవెన్యూ అధికారులు వారిని గుర్తించి కొండగట్టుపై ఇల్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని సిపిఎం నాయకులు కోరుతున్నారు. ముఖ్యంగా కొండగట్టుపై జరుగుతున్న అక్రమాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

దళితులపై దాడులు చేసిన వారిని శిక్షించాలి: కెవిపిఎస్

ప్రజాశక్తి - గన్నవరం : రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంతో పాటు దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం గన్నవరంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సంఘ కార్యాలయం నుంచి మొదలైన ప్రదర్శన గాంధీ బొమ్మ సెంటర్ వరకు సాగింది. అనంతరం అక్కడ కొద్దిసేపు నినాదాలు చేస్తూ ఆందోళన జరిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో చనిపోతే కరెంటు పనిచేస్తూ చనిపోయిన దళితుడికి న్యాయం చేయమని అడిగితే, అక్కడ ఉన్న పెత్తందారులంతా ఏకమై దళిత పల్లెను వెలివేశారన్నారు. దీనికి ఉపముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. దళిత పల్లెను వెలివేస్తే ఖండించాల్సిన బాధ్యత ఈ కూటమి ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. కౌలు రైతుల సంఘం జిల్లా కోశాధికారి టి. వి



నిరసన తెలుపుతున్న దళిత సంఘ నాయకులు

లక్ష్మణ స్వామి మాట్లాడుతూ ఇలాంటి దుర్ఘటనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని దళితులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి చిగురుపల్లి నాగరాజు, నాయకులు కళ్ళం నాని, అంబేద్కర్ వాది బండి భాస్కరరావు, గన్నవరం పంచాయతీ వార్డు సభ్యులు గుండిమెడ ఉదయభాస్కరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాలహస్తి

బ్యాంకింగ్ సేవలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - గన్నవరం : డిజిటల్ యుగంలో బ్యాంకింగ్ అవగాహన యువతకు అత్యంత అవసరమని రిసోర్స్ పర్సన్ ఎన్.కాలహస్తి అన్నారు. ఆర్‌బిఐ సహకారంతో ఆర్టిడ్స్ ఆధ్వర్యంలో గన్నవరం వెటర్నరీ కళాశాల ఆవరణలో సోమవారం డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన వర్క్‌షాప్ జరిగింది. ఈ సందర్భంగా కాలహస్తి మాట్లాడుతూ ఆర్బీఐ విధానాలు, బ్యాంకింగ్ నియమాలు, ప్రభుత్వ పథకాలు, లోన్లు, సబ్సిడీ లోన్లు, ఖాతాల నిర్వహణ మొదలైన అంశాలపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రత్యక్ష ఇంటరాక్షన్ ద్వారా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. తర్వాతి రిసోర్స్ పర్సన్ ఆర్.ఎస్.శంకర్‌రావు మాట్లాడుతూ డిపాజిటర్ల హక్కులు, డిజిటల్ మోసాలు, కెవైసీ ప్రక్రియ, పొదుపు అవసరం, డార్మెంట్ ఖాతాల ప్రమాదాలు, మహిళల స్వయం సహాయక గ్రూపుల ఆర్థిక అవకాశాలు వివరించారు. బీమా పథకాలు, క్రెడిట్ స్కోర్, విద్యార్థులకు సంబంధిత పథకాలు, రైతుల కోసం ఉన్న రుణాలు, పిఎం కిసాన్, పంటల బీమా తదితర అంశాలపై విపులంగా వివరణ ఇచ్చారు. డాక్టర్ శిరీష మాట్లాడుతూ డిజిటల్ మోసాలపై అప్రమత్తత, ప్రభుత్వ పథకాలపై చైతన్యం, ఖాతాల నిర్వహణ, పొదుపు అలవాట్ల ప్రాముఖ్యతను ప్రతి విద్యార్థి అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ బీ, సహాయ ప్రొఫెసర్, విస్తరణ విభాగం, ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల, ఆర్టిడ్స్ రాష్ట్ర సమన్వయకర్త షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - గన్నవరం : పట్టణంలోని ఆగిరిపల్లి రోడ్డు విస్త రణలో భాగంగా డ్రైనేజీ నిర్మాణ పనులు సోమ వారం ప్రారంభిం చారు. మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలతో ఒకవైపు డ్రైనేజీ నిర్మాణ పనులు జరుగు తాయి. ఆర్. డబ్ల్యూ ఎస్ అధికారులు పర్యవేక్షిస్తారు. గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు డ్రైనేజీ నిర్మాణం చేస్తారు. కొన్ని ఏళ్ళుగా ఈ రోడ్డులో సరైన డ్రైనేజీ సదుపాయం లేకపోవడంతో నీరు ఎక్కడిది అక్కడే నిలిచిపోయేది. కొత్తగా డ్రైనేజీ నిర్మాణం చేయడం వల్ల మురుగు సమస్య లేకుండా పోతుందని ఎంపీడీవో స్వర్ణలత తెలిపారు. ఒకవైపు పనులు పూర్తయిన తర్వాత మరోవైపు రూ.10 లక్షలతో డ్రైనేజీ కడతారన్నారు. భవిష్యత్తులో ఈ రోడ్డులో ఎటువంటి ఆక్రమణలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. గన్నవరం పట్టణ చరిత్రలో ఈ విధంగా రోడ్డు విస్తరణ జరగడం ఇదే ప్రథమం అన్నారు. మహనీయుల విగ్రహాలు కూడా పెడతామన్నారు.



శీతల పానీయాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : శీతల పానీయాలు, పళ్ళ రసాల్లో కూడా మత్తు పదార్థాలు ఉంటాయని, వాటి విషయాల్లో యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కేంద్ర ఆసుపత్రి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎంవిడి సుబ్రహ్మణ్యం హితవు పలికారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం మత్తు పదార్థాలు, మహిళల అక్రమ రవాణా నిరోధంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ప్రధానోపన్యాసం చేశారు. యువతులు నూతన పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. కృష్ణా విశ్వవిద్యాలయ రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ టివి సీరియల్స్, సెల్ ఫోన్ వినియోగం కు దూరంగా ఉంటేనే భవిష్యత్ ఉజ్వలంగా వుంటుందని అని చెప్పారు. ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ స్వరూపా, డాక్టర్ శాంతికృపా, డా క్టర్‌శేషారెడ్డి, పిడి గోపి విద్యార్థులు పాల్గొన్నారు.



రిటైనింగ్ వాల్ వెంబడి అవుట్‌ఫాల్ డ్రైన్ నిర్మించాలి

కలెక్టర్, ఎంపి, ఎంఎల్‌ఎకు సిపిఎం నేతల వినతి

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణలంక రిటైనింగ్ వాల్ వెంబడి అవుట్‌ఫాల్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, రణదివే నగర్ ఇళ్లకు పైకప్పు మార్పిడికి అవకాశం కల్పించాలని కోరుతూ సిపిఎం విజయవాడ తూర్పు సిటీ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా తూర్పు సిటీ కార్యదర్శి పుప్పాల కృష్ణ మాట్లాడుతూ రణదివే నగర్‌లో సుమారు 1500 నుండి 2000 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అయితే సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మించి ఏడాదికిపైగా అవుతున్నా ఈ ప్రాంతంలో అవుట్‌ఫాల్ డ్రైన్ నిర్మించలేదన్నారు. అలాగే రణదివె నగర్లో ఉన్న ఇళ్లకు పైకప్పు మార్పుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. 21వ డివిజన్లో శిథిలావస్థకు చేరిన మెట్లను నిర్మించాలని కోరారు. ఈ సమస్యలను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, స్థానిక ఎంఎల్ఎ గద్దె రామమోహన్‌రావు దృష్టికి కూడా తీసుకెళ్లామని కృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు కోరాడ రమణ, స్థానిక నాయకులు గోపి, కుమార్, అప్పలనాయుడు, శ్రీరాములు, సిద్ధు పాల్గొన్నారు.



స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : అదానీ స్మార్ట్ మీటర్లు ఇళ్లకు పెట్టొద్దని పెట్టిన వాటిని తొలగించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం 58వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సింగ్ నగర్ శివాలయం ఏరియాలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం సెంట్రల్ సిటీ నగర కమిటీ సభ్యులు ఎస్ కె నిజాముద్దీన్, మహిళా నేతలు ఎస్ విజయలక్ష్మి, ఎస్ కె దేవికుమారిలు మాట్లాడుతూ మీటరు రీడింగ్ సరిగ్గా చూపించడం లేదని అబద్ధాలు చెప్పి గృహాలలో అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాన్ని మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి రమణారావు, కిషోర్, గంగాధర్, మహిళా నేతలు, ఎస్ విజయలక్ష్మి, ఎస్ కె దేవికుమారి, ఎల్ కాశమ్మ, కె జ్యోతి పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌పై సిపి, డిసిపిలకు జర్నలిస్టుల ఫిర్యాదు

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ ప్రెస్ క్లబ్‌ను అందరి జర్నలిస్టుల ప్రెస్‌క్లబ్‌గా మార్చు చేయాలని కోరుతూ ప్రెస్ క్లబ్ సాధన సమితి నాయకులు సోమవారం విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుకు, విజయవాడ డిసిపి ఉదయ రాణిలకు వినతిపత్రాలు అందజేశారు. విజయవాడలో దాదాపు 1500 పైగా అక్రిడేటెడ్ జర్నలిస్టులు, మరో 500 వరకు వివిధ కేడర్లలో జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. అయితే ప్రెస్‌క్లబ్ కార్యవర్గం కేవలం 122 మందే సభ్యులను, అది కూడా యూనియన్ సభ్యులనే చూపి కమిటీని ప్రకటించుకున్నారన్నారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని మరిచి నిధులను దారి మళ్లిస్తున్నారని, దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. వివిధ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు భారీగా బకాయి పడ్డారన్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఇరిగేషన్ శాఖ రూ.1.82 కోట్లు కట్టాలని, ప్రెస్‌క్లబ్‌ను ఖాళీ చేయాలని నోటీసు ఇచ్చిందని అన్నారు. వీటిపై గతంలో విజయవాడ సబ్ కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. దీనిపై విచారించిన సబ్ కలెక్టర్...కలెక్టర్‌కు నివేదిక సమర్పించారని తెలిపారు. ప్రెస్‌క్లబ్ కార్యకలాపాలపై విచారించాలని కోరారు.



తగ్గిన మిర్చి సాగు...ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి- నందిగామ : ఎన్టీఆర్ జిల్లాలో మిర్చి రైతుల పరిస్థితి నీయంగా మారింది. గత ఏడాది సీజన్‌లో దిగుబడి తగ్గటం, మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవడంతో మిర్చి సాగు చేసి రైతులందరూ అప్పుల పాలయ్యారు. ముందెన్నడూ లేనంతగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. అంతేగాక మిర్చి సాగుపై కౌలు రైతులు ఆసక్తి చూపడంలేదు. ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. తద్వారా జిల్లాలో మిర్చి సాగు సగానికి సగం తగ్గింది. గత సీజన్లో 30వేల ఎకరాల్లో రైతులు మిర్చి పంట సాగుచేశారు. పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాల్లో ఎకరం 30 వేల నుంచి 40 వేల రూపాయల వరకు కౌలు తీసుకొని చేశారు. కౌలు వ్యవసాయం, ఎరువులు, పురుగుమందులు, నీటి తడులు ఇతర ఖర్చులు కలిపి ఎకరానికి రూ.1.80 లక్షల నుండి రూ.2 లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. కోత, గ్రేడింగ్, తొక్కుడు, రవాణా కలిపి క్వింటాకు రూ.5 వేల నుండి రూ.6 వేల వరకు ఖర్చు పెట్టారు. ఆగస్టు చివరలో, సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు, వరదలకు మిర్చి తోటలు దెబ్బతిన్నాయి. ఖర్చుకు వెనకాడకుండా రైతులు మళ్లీ తోటలు వేశారు. అయితే ఈసారి ఎర్రనల్లి ఉధృతంగా దాడి చేయడంతో మిర్చి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పూత, పూర్తిగా రాలిపోయింది. ఆకులు, పిందెలు నల్లగా మారిపోయాయి. చిగురు సైతం వాడిపోయాయి. మిరప మొక్కలు గిడస బారి దుర్భరంగా మారాయి. వేరుకుళ్ల సోకి తోటలు ఎర్రబడి నిలువునా నిండిపోయాయి. ఖరీదైన మందులు పిచికారీ చేసినప్పటికీ పంట చేతికి రాలేదు. దిగుబడి ఘననీయంగా తగ్గింది. ముదురు మిర్చి తోటల్లో ఎకరానికి 20 క్వింటాల్లోపు , లేత తోటల్లో పది క్వింటాల్లోపు దిగుబడి మాత్రమే వచ్చింది.



రైతును చావు దెబ్బ కొట్టిన ధరలు

మార్కెట్ ధర కూడా రైతుకు చావు దెబ్బ కొట్టింది. తేజ రకానికి కింటా రూ.8 వేల నుండి రూ.13 వేలలోపే ధర వచ్చింది. లావు రకాలకు రూ.8 వేల నుండి రూ.10 వేలలోపు, మధ్యస్థ రకాలకు రూ.10 వేల నుండి రూ.11 వేల లోపు ధర లభించింది. ఇప్పటికీ మార్కెట్ కుదుటపడలేదు. ధరల్లో మార్పు రాలేదు. అంతకు ముందు సీజన్లో కారు పిల్లకాయలకు వచ్చిన ధర కూడా ఇప్పుడు ఎర్ర కాయలకు రాలేదు. అప్పట్లో తెల్ల కాయలకు వచ్చిన రూ.10 వేల నుండి రూ.13 వేల ధర ఇప్పుడు ఎర్రకాయలకు పలికింది. ఎకరానికి రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లింది. మిర్చి సాగు చేసిన రైతుల్లో 90 శాతం మంది నష్టాలు మూట కట్టుకున్నారు. ఎకరాకు రూ.50 వేల నుంచి లక్ష రూపాయలు వరకు నష్టాన్ని చవిచూశారు. 20 కింటాళ్ళ దిగుబడి వచ్చిన రైతులకు కూడా లాభాలు లేక నష్టపోయారు. అంతర్జాతీయ మార్కెట్ వల్ల కూడా రైతులకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు. ప్రభుత్వాల నుంచి సాయం అందుతుందని ఆశించిన రైతులకు భంగపాటు ఎదురైంది. ప్రభుత్వం నుంచి పైసా కూడా రైతులకు సాయం రాలేదు. మొక్కజొన్న, సుబాబులు, జామాయిల్ తోటల వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు. ఈ ఏడాది మిర్చి కౌలుకోనంతగా నష్టపోవడంతో రైతులు కౌలుదారులు మిర్చి అంటేనే భయపడుతున్నారు. దీంతో పలుచోట్ల కౌలు ధరలు సగానికి పడిపోయినాయి. మిర్చి తోటలకు కౌలు తీసుకునేందుకు కౌలు రైతులు ముందుకు రావట్లేదు.

తాగునీటి వృధాను అరికట్టాలి

ధర్నాలో సిపిఎం నాయకులు బోయి సత్యబాబు డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా పశ్చిమ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదని సిపిఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు విమర్శించారు. పశ్చిమంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కేఎల్ రావు పార్క్ సమీపంలోని సర్కిల్ వన్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యాన సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యబాబుతోపాటు పలువురు పార్టీ నాయకులు సహా వివిధ డివిజన్లకు చెందిన బాధితులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ కొండ ప్రాంతాల ప్రజలకు రక్షణ కరువైందన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాలను అరచేతిలో పట్టుకొని జీవించాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా కొండ ప్రాంత ప్రజల ఇళ్ల పట్టాల సమస్య సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందన్నారు. రిటైనింగ్ వాల్స్ నిర్మాణాలు, పాడైన మెట్ల మార్గాల పునరుద్ధరణ, మురిగినీటి కాల్వల మరమ్మత్తులతోపాటు ప్రధాన పైప్ లైన్లు దెబ్బతిని వధాగా పోతున్న తాగునీటిని అరికట్టాలని అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. 46, 49, 51వ డివిజన్లలో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. అనంతర పబ్లిక్ గ్రీవెన్స్ సెల్లో విఎంసి అడిషనల్ కమిషనర్ (రెవెన్యూ)కు మరోసారి వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె సూరిబాబు, గణేష్, అప్పన్న, చిన్ని, భవాని, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





మాచవరంలో అల్లరి మూకల దుశ్చర్యలు

భయపడుతున్న స్థానికులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మాచవరం యారవారి వీధి అల్లరి మూకలకు అడ్డగా మారింది. గంజాయి, మందుబాబులు పేటలోని అంబేద్కర్ భవనాన్ని అడ్డాగా చేసుకుని పెట్రేగిపోతున్నారు. యారవారి వీధిలో గంగానమ్మ చెట్టుఅరుగు వద్ద, అంబేద్కర్ వీధి ప్రారంభంలో ఉన్న అరుగులు, అక్కడున్న మోటార్ సైకిళ్లపై చేరి రాత్రి సమయాల్లో ఆకతాయులు అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారు. వీధిలోకి రాత్రి సమయంలో బట్టల షాపులు, ఇతర పనులు ముగించుకొని వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్నారు. మద్యం తాగిన మత్తులో రోడ్డుకు అడ్డంగా ఉంటూ ద్విచక్రవాహనాలు పేటలోకి రావకుండా గొడవచేస్తున్నారు. ఈ నేపథ్యంలో పేటలోని కొంతమంది యువకులు వీరిని మందలించారు. దీంతో మరింత రెచ్చిపోయిన ఆకతాయిలు సోమవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో మాచవరంలోని రాపాకుల పెదకుమార్‌కు చెందిన యాక్టివా బైక్‌పై పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. దీంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని కోరుతున్నారు.


పిల్లలను సరిదిద్దుకునేందుకు ముందుకు రావాలి : నటరాజు

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ఆకతాయులను, గంజాయి, మద్యం మత్తుకు అలవాటుపడి ప్రజలపై రెచ్చిపోతున్న వారిని కట్టడి చేసేందు పేటలోని యువకులు, పెద్దలు రాజకీయాలకు అతీతంగా ముందుకు రావాలని పూలే-అంబేద్కర్ ట్యూషన్ పాయింట్ నిర్వాహకులు గుడిశ నటరాజు కోరారు. పేటలోని పిల్లలను ఇటువంటి బలహీనతలవైపునకు వెళ్లకుండా కాపాడుకునే ఆలోచన చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

'పొలం పిలుస్తోంది'కి శ్రీకారం

- ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహణ
- ఒకే రోజు రెండు గ్రామాల్లో పర్యటన

ప్రజాశక్తి -నందిగామ : రైతులకు సాగులో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపుతూ సేద్యంలో ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహనకు ప్రభుత్వం ఖరీఫ్‌లో పొలం పిలుస్తుంది కార్యక్రమంకు శ్రీకారం చుట్టింది. కర్షకులకు విత్తనం నుంచి పంట ఉత్పత్తి చేతికందే వరకు ప్రతి దశలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు చేదోడుగా నిలుస్తుండటం ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. ప్రకృతి సేద్యం, రసాయన ఎరువుల వాడకంలో జాగ్రత్తలు విత్తనాల ఎంపిక, బయో ఎరువులు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తారు. రైతులు సద్వినియం చేసుకుంటే అధిక దిగుబడులు సాధించడానికి వీలుంటుంది. రైతులు సద్వినియోగము చేసుకోవాలని అధికారులు



కోరుతున్నారు. జిల్లాలో 1.5 లక్షలు హెక్టార్లలో పత్తి, మిర్చి, మాగాణి, మొక్కజొన్న, మినుము, వివిధ రకాల పంటల సాగు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి మంగళవారం, బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తోంది. ఒకరోజు ఉదయం సాయంత్రం రెండు గ్రామాలను వ్యవసాయ అధికారులు క్షేత్ర సందర్శన చేస్తారు. మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన శాఖ అధికారి, పకతి వ్యవసాయ ఉద్యోగి, గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ భాగస్వాములు అవుతారు. పలుచోట్ల రైతులు అవగాహన లేక నాసిరకం విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేసి నష్టపోతున్నారు. అటువంటి అవగాహన సదస్సులకు హాజరైతే రైతులకు వ్యవసాయ అధికారులు చైతన్యం కల్పిస్తారు. వారంలో నాలుగు గ్రామాలు వంతున నెలకు 16 గ్రామాల్లో పొలం పిలుస్తుంది అమలు చేస్తున్నారు. పంట పొలాలు పరిశీలించి చీడ పీడల నివారణ, వర్షాకాలం లోపాలు, శాస్త్ర రక్షణ పద్ధతులు వివరిస్తారు. పకతి సాగును ప్రోత్సహిస్తే ఫలితం రైతులకు రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు పంట సాగు నిలుస్తున్నారు . పకతి సాగు ప్రోత్సహించే సీఎస్ఎఫ్ సిబ్బందితో ఈ సాగు విధానాలపై అవగాహన కల్పించాలి. రైతులకు జీవామతం, బీజామతము ఇతర కషాయాలపై అవగాహన కల్పించాలి. పొలం గట్లపై కూరగాయల మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించాలి. నందిగామ ఏడిఏ ఐకె శ్రీనివాస్ మాట్లాడుతూ పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్విని చేసుకోవాలని కోరారు.

మీకోసంలో పలు సమస్యలపై అర్జీలు స్వీకరణ



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

మచిలీపట్నం : ప్రజల నుండి అందుతున్న మీకోసం అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ, కెఆర్ఆర్‌సి ఎస్.డి.సి శ్రీదేవి అదనపు ఎస్పీ సత్యనారాయణ, మచిలీపట్నం ఆర్‌డిఓ కె.స్వాతిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఆ ప్రకారం కలెక్టరేట్లో మొత్తం 146 అర్జీలు అందాయి.

కెఆర్ఆర్‌సిఎస్‌డిసి శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మీకోసం అర్జీల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచిస్తోందన్నారు. గడువు దాటిన అర్జీలు 60 ఉన్నాయని వాటిని సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలన్నారు. మరలా తెరవబడిన అర్జీలు మొత్తం 204 ఉన్నాయని వాటిలో ప్రధానంగా సర్వే భూ రికార్డులు శాఖలో 116, రెవెన్యూ శాఖలో 54, పంచాయతీరాజ్ శాఖలో 22 అత్యధికంగా పెండింగ్లో ఉన్నాయన్నారు. మరలా తెరువబడిన 38 అర్జీలను సంబంధిత అధికారులు ఇప్పటివరకు అసలు చూడనేలేదని ఇది సరైనది కాదని స్పష్టం చేస్తూ ఇకనైనా పరిశీలించి తగిన విధంగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించి ఒక అర్జీ ఒక నెల గడువు దాటిన ఇంకా పరిష్కారం కాలేదని వెంటనే దానిపై దృష్టి సారించి పరిష్కరించాలన్నారు.

ఈ సందర్భంగా పెడనకు చెందిన ఎర్ర సుబ్రహ్మణ్యేశ్వర రావు గత 4 సంవత్సరాలుగా ప్లాస్టిక్ నిషేధయ పర్యావరణ పరిరక్షణ పేరుతో చేపట్టిన ఉద్యమంలో భాగంగా పెడన కలంకారి గుడ్డ సంచులను డీఆర్ఓ కె.ఆర్.సి.డి.సి అదనపు ఎస్పీ ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఓ కె.కన్నమ నాయుడు, పంచాయతీరాజ్ ఎస్ఇ.రమణరావు రహదారులు భవనాలు ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈలు లోకేష్, నటరాజు డీఎంహెచ్ఓ డాక్టర్ శర్మిష్ట, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, ఉద్యాన అధికారి జె.జ్యోతి, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కలక్టరేట్ (కృష్ణా) : ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యను చట్ట పరిధిలో పరిష్కారానికి కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాన్య ప్రజలు నిత్యజీవితంలో వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం తక్షణమే గుర్తుకు వచ్చేది పోలీస్ శాఖ అన్నారు. సమస్యతో వచ్చిన ఫిర్యాదు దారుల సమస్యల పట్ల జాప్యం వహించకుండా, చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందించేలా కృషి చేయాలన్నారు. మొత్తం జిల్లా నలుమూలల నుండి మీకోసం కార్యక్రమానికి 36 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.



జాతీయ పురస్కార గ్రహీతకు అభినందన

ప్రజాశక్తి - కంకిపాడు : గత కొన్ని దశాబ్దాలు పాటు సామజిక కార్యకర్తగా, పలు దాతృత్వ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల అధ్యక్షునిగా, రాజకీయ నాయకునిగా, నిస్సహాయులకు ఆపన్న హస్తం అందిస్తున్న యలమంచిలి కిషోర్ బాబును ఎన్టీఆర్ సేవారత్న జాతీయ పురస్కారానికి ఎంపిక చేశారు. ఈనెల 22న హైదరాబాద్ నగరం, బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ సేవా స్వర్ణనందితో, ఎన్టీఆర్ నేషనల్ ఎక్సలెన్సి అవార్డులతో పాటు ప్రశంసాపత్రాన్ని ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ బహూకరించారు. ఈ సందర్భంగా కిషోర్ బాబు మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా సామాన్య ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న పలు సమస్యలు, ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కిషోర్ బాబును సేవారత్న స్వర్ణ నంది పురస్కారం వరించడంతో పలువురు అభినందనలు తెలియచేస్తూ, హర్షం వెలిబుచ్చారు.

తాగునీటికి ప్రాధాన్యత



విద్యాలతకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - పామర్రు : గ్రామాల్లో తాగునీటి సమస్య నివారణకు తన వంతు కృషి చేస్తానని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ అన్నారు. మండల పరిధి నిమ్మలూరులో 15వ ఫైనాన్స్ నిధులతో ఏర్పాటుచేసిన బోర్‌ను స్థానిక నాయకులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. గ్రామస్థాయిలో మౌలిక వసతులు కల్పించడానికి తన వంతుగా ప్రయత్నం చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రత్న కుమారి, గ్రామసర్పంచ్ గోపాలం, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



బోరును పరిశీలిస్తున్న ఎంపిపి అశోక్ కుమార్, తదితరులు

లజ్జబండ డ్రైన్ పరిశీలన

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలంలోని కానూరు తాళ్ళపాలెంలో ఉన్న లజ్జబండ డ్రైన్‌ని కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు (మాజీ మార్కెట్ యార్డు చైర్మన్) గోపు సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎత్తిపోతల పథకం ద్వారా 2016లో మొదలు పెట్టి 2019 నాటికి లజ్జ బండ డ్రైన్ నుంచి కానూరు తాళ్ళపాలెం వరకు 85 లక్షలతో పైపు లైన్ ప్రారంభించి పూర్తిచేశారని, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం సదరు డ్రైన్ ను పట్టించుకోకపోవడం వల్ల అక్కడ ఉన్న మోటార్లు కాలిపోయాయని, ఫిల్టర్లు తుప్పుపట్టాయని, పైపు లీకేజీలు ఉన్నాయని ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఖరీఫ్ పంటలో నీటి ఎద్దడి వచ్చినప్పుడు ఎత్తిపోతల పథకం ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి దివి మహేష్, జొన్నల బాబూరావు, జొన్నల ప్రసాద్, శ్రీకాకులపు ఫణీంద్ర, ఇల్లూరి పుల్లయ్య తదితర రైతులు పాల్గొన్నారు.



జిల్లాలో ఖాళీ పోస్టుల వివరాలు ప్రకటించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ఇటీవల జరిగిన ప్రమోషన్లు, బదిలీలు కారణంగా కృష్ణా జిల్లా విద్యాశాఖ కార్యాలయం పోస్టుల పొజిషన్ ఐడీలు, క్యాడర్ స్ట్రెంత్ అప్డేషను చేయాలని యుటిఎఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖ సహాయ సంచాలకులు విద్యాలతకు వినతిపత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర కార్యదర్శి కెఎ.ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, బి.కనకారావు, గౌరవాధ్యక్షులు జెలెనిన్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి రవి వరప్రసాద్, కె.వెంకటేశ్వరరావు, ఒడుగు వెంకట నాగేంద్రరావు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జూలై 9న జరగబోయే అఖిల భారత కార్మిక సంఘాల సమ్మె లో. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొంటారని తెలుపుతూ సోమవారం విద్యాశాఖ సహాయ సంచాలకులు విద్యాలతకు సంఘ నాయకులు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం జిల్లా ఉపాధ్యక్షురాలు పి.రమాదేవి మాట్లాడుతూ కార్మిక వర్గం బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న 42 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్‌గా కేంద్ర ప్రభుత్వం మారుస్తోందని వాటిని రద్దు చేయాలని జరిగే జూలై 9న జరగబోయే అఖిల భారత కార్మిక సంఘాల సమ్మెలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొంటారని తెలిపారు. కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ 2025 జూలై 9న దేశవ్యాప్త సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మచిలీపట్నం సిఐటియు మండల కమిటీ కార్యదర్శి సిహెచ్.జయరావు మాట్లాడుతూ సమ్మెలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో జి.అరుణ్ కుమారి, ఎస్.ప్రతాప్, జి.మేరీ, ప్రసన్నకుమారి ఉన్నారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న నాయకులు

వేల్పూరులో బుడమేరు కట్ట పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కంకిపాడు : కంకిపాడు మండలం వేల్పూరు బుడమేరు కట్టలో గండి పూడిక పనులకు పెనమలూరు ఎంఎల్ఎ బోడే ప్రసాద్ శంకుస్థాపన చేశారు. సోమవారం ఈ కార్యకమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ అన్నే ధనయ్య, తాడిగడప మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షులు అనుమోలు ప్రభాకర్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న బోడే ప్రసాద్

గుండేరు డ్రైన్, కరకట్ట అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఘంటసాల : రైతుల శ్రేయసే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కొడాలి నుంచి అచ్చేంపాలెం వరకు ఉన్న గుండెరు డ్రైన్ కరకట్ట బలోపేతం చేసే అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం డ్రైనేజీల అభివృద్ధి, కరకట్టల బలోపేతానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. అందుకే అచ్చంపాలెం వద్ద గత ఏడాది వచ్చిన వరదకు పంట పొలాలు ముంపునకు గురైనట్లు వివరించారు. ఈ విషయాన్ని ముందస్తుగానే గమనించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిధులు రూ.38.62 లక్షలతో 3.9 కిలోమీటర్ల మేర కరకట్ట అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ వేమూరి సత్యసాయి వరప్రసాద్ (చిట్టిబాబు)తో మాట్లాడుతూ, పనులను నాణ్యత ప్రమాణాలతో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఘంటసాల మండలం టిడిపి నాయకులు తుమ్మల చౌదరి బాబు, శ్రీకాకుళం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, వైస్ చైర్మన్ సుగ్గన రాంబాబు, సర్పంచులు గాజుల నాగ శ్రీనివాసరావు, గుత్తికొండ రామారావు, శ్రీకాకుళం ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఉప సర్పంచ్‌లు, డ్రైనేజీ డీఈఈ బాబు నాయక్, ఏఈ చిరంజీవి, రైతులు కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంఎల్ఎ బుద్ధ ప్రసాద్

అసాంఘిక ప్రదేశాలపై డ్రోన్లతో నిఘా

ప్రజాశక్తి - కంకిపాడు : కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మద్దూరు గ్రామంలోని కరకట్ట ప్రాంతాల్లో కోడి పందాలు, పేకాట నిర్వహిం చడానికి అవకాశం ఉన్న ప్రదేశాలు, అదే విధంగా అసాంఘిక కార్యక్రమాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల వద్ద పోలీసులు డ్రోన్ ద్వారా నిఘా ఉంచారు. కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశాల మేరకు, గన్నవరం డిఎస్పి సిహెచ్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో కంకిపాడు ఇన్‌స్పెక్టర్ జె..మురళి కృష్ణ, కంకిపాడు ఎస్ఐ సందీప్, అదనపు ఎస్ఐ తాతచార్యులు మద్దూరు కరకట్ట వద్ద డ్రోన్ ద్వారా అసాంఘిక ప్రదేశాలను పరిశీలించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు : తహశీల్దారు

ప్రజాశక్తి - తిరువూరు : అనుమతులు లేకుండా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఎం.ఉదయ్ భాస్కర్ పేర్కొన్నారు. తిరువూరు మండలంలో వివిధ గ్రామాల్లోని చెరువుల్లో కొంతమంది జెసిబిలతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా విక్రయిస్తున్నట్లు వస్తున్న సమాచారం మేరకు కోకిలంపాడు తాళ్ళ చెరువును పరిశీలించగా పెద్దపెద్ద గోతులు పెట్టి మట్టిని తవ్వారని చెప్పారు. చెరువులో మట్టిని తవ్వకుండా గ్రామ నౌకరును కాపలా ఉంచినట్టు తహశీల్దార్ వెల్లడించారు. చెరువు మట్టితో పొలాలను మెరక చేసుకోవాలనుకునే రైతులు మైనింగ్ శాఖ నుండి అనుమతి పొందాలని, అలా పొందిన రైతులు నిబంధనల మేరకు మట్టిని తవ్వాలని చెప్పారు. అక్రమంగా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపట్టితే ఓల్టా చట్టం కింద చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.



తారకరామ తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ సభ్యుల ఎన్నిక

ప్రజాశక్తి - గుడివాడ : తారకరామ తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ నూతన కమిటిని తారకరామ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో ఎన్నుకున్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 2004 జిల్లా గవర్నర్ సనక సుబ్బారావు నూతన కమిటి అధ్యక్షురాలుగా యార్లగడ్డ సుధారాణి, కార్యదర్శిగా పిల్లి సునీత, కోశాధికారిగా వీరమాచినేని శైలజలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ సెక్రెటరీ కిలారపు రంగప్రసాద్, కమిటీ జిల్లా కార్యదర్శి చిన్నం గంగాధరరావు, జోన్ చైర్మన్ సయ్యద్ మహబూబ్‌అలీ, సభ్యులు దర్శి వెంకట సత్యనారాయణ, తమ్మినేని రామమోహన్‌రావు, కేదారి రాఘవయ్య, పుట్టి సతీష్‌కుమార్, పి.సూరిబాబు, చలువాది వెంకటమోహన్‌రావు, బచ్చు రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.

25న మంత్రి లోకేష్ మచిలీపట్నం రాక

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) :

ఈ నెల 25న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మచిలీపట్నం రానున్నారని టిడిపి నగర అధ్యక్ష కార్యదర్శులు లోగి శెట్టి వెంకటస్వామి, బచ్చుల అనిల్, కుమార్ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్‌లు తెలిపారు. సోమవారం స్థానిక నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 25 బుధవారం కృష్ణా యూనివర్సిటీలో జరిగే స్నాతకోత్సవానికి హాజరవుతున్న విద్యాశాఖ మంత్రి లోకేష్ తొలుత ఉదయం 10 గంటలకు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వారి బాగోగులను అడిగి తెలుసుకోనున్నారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ జల్లు వారి తోట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ సమవేశానికి వార్డు ఇన్చార్జి లతో పాటు, క్లస్టర్ ఇన్చార్జిలు, కార్యకర్తలు హాజరై వారి వారి సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకు వెళ్ల వచ్చున్నారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల రద్దు హేయం

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - నందిగామ : మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ప్రభుత్వం రద్దు చేయడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నందిగామ సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో డివి కృష్ణ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పలు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు తొలగించి విద్యా వ్యవస్థ వినాశనానికి ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. విద్యా హక్కు చట్టం నిబంధనలకు విరుద్ధంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను ప్రభుత్వం అడ్డగోలుగా తొలగించిందని పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను కుదించడం వల్ల విద్యార్థులు డ్రాప్ అవుట్స్ మరింత పెరుగుతుందన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లల చదువు ఐదో తరగతి వరకే పరిమితం అవుతుందని, హై స్కూల్స్ కి వెళ్లాలంటే మూడు నుండి ఐదు కిలోమీటర్ల పైబడి నడిచి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు అనేకమంది ప్రయాణ ఖర్చులు భరించలేక



మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

తమ పిల్లలను ప్రాథమిక విద్య కే పరిమితం చేసి పొలం పనులకు పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు 10000 నుండి 80 వేల రూపాయల వరకు పెంచుతున్నారని, పేద మధ్యతరగతి విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల ఫీజులు భారంగా మారాయని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు పున:ప్రారంభించాలని విద్యా వ్యవస్థను మెరుగుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, సిపిఎం నందిగామ మండల నాయకులు కర్రి వెంకటేశ్వరరావు, హస్సేను తదితరులు పాల్గొన్నారు.

బెజవాడ రాజారావుకు సతీ వియోగం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ పశ్చిమ నగరంలో విద్యారంగ ప్రముఖులు బెజవాడ రాజారావు హైస్కూల్ వ్యవస్థాపకులు బెజవాడ రాజారావు సతీమణి తవ్వా కనకదుర్గా వరలక్ష్మీ ఆదివారం మృతి చెందారు. ఆమె, భర్త బెజవాడ రాజారావుతో కలిసి విద్యాధరపరంలో బెజవాడ రాజారావు హైస్కూలు స్థాపించిన సంగతి తెలిసిందే. వన్‌టౌన్ ఎస్‌కెవివి హిందూ హైస్కూలు లో గ్రేడ్ – 1 తెలుగు పండిట్‌గా పాతబస్తీ ప్రాంతంలో విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేశారు. ఆమె భౌతిక కాయాన్ని పలువురు విద్యారంగ ప్రముఖులు, రాజకీయ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఆమె మృతి తీరని లోటని అన్నారు. సిపిఐ నగర కార్యదర్శి కోటేశ్వరరావు, మహిళా సమాఖ్య పంచదార్ల దుర్గాంబ, మాజీ కార్పొరేటర్ రమణ బాబు, శ్రీ తేలప్రోలు రాజా హైస్కూలు కరస్పాండెంట్ రూపేశ్వర గుప్తా, ఎస్‌డిఎంవైఆర్‌ఆర్ హైస్కూలు కరస్పాండెంట్ వైఎస్‌కె కిషోర్, డాక్టర్ కొడాలి జయ రమేష్, సైకాలజిస్ట్ డాక్టర్ గర్రె



వరలక్ష్మీ మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం (ఇన్‌సెర్ట్‌లో) వరలక్ష్మి (ఫైల్)

శంకర్, నగరపాలక సంస్థ పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నివాళులర్పించిన వారిలో ఉన్నారు. వన్ టౌన్ హిందూ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంతాప సభ నిర్వహించారు.

ప్రభుత్వ పాఠశాలల విలీనంపై నిరసన



ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక బీసీ కాలనీలో ఉన్న ఎంపిపి పాఠశాలల విలీనం పేరుతో విద్యార్థులను విద్యకు దూరం చేయడమే దీని ఉద్దేశమని సిపిఎం విస్సన్నపేట మండల కార్యదర్శి నాగరాజు అన్నారు. విలీనం అంటే విద్యని వినాశనం చేయటమే అన్నట్లు ఉందన్నారు. బీసీ కాలనీలో ఉన్న స్కూలు 34 సంవత్సరాల క్రితం కాలనీ ఏర్పడక ముందు అక్కడ స్కూలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పుడు విలీనం పేరుతో మూడు, నాలుగు ఐదు తరగతులను తీసివేయడం ద్వారా కేవలం ఒకటి రెండు తరగతుల పిల్లలు 9 మందీ చదువుకు దూరమవుతారన్నారు. స్కూల్ బస్సుల సౌకర్యం ఉండటం వలన ప్రైవేటు స్కూలు వైపు మొగ్గుచూపుతున్నారని, ప్రభుత్వం వెంటనే ఈ జీవోని రద్దుచేసి విద్యార్థులు ఉన్నచోట స్కూల్లోనే చదివించే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నాగరాజు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులు తల్లిదండ్రులతో భవిష్యత్తు ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి ధనలక్ష్మి, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

మంత్రి ఎన్ఎమ్‌డి ఫరూక్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు. సోమవారం సూఫీ మత గురువులు, హజ్రత్ సయ్యద్ షాబూఖారీ ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా మంత్రి ఫారుక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను కాపాడాలని మంత్రిని అల్తాఫ్ బాబా కోరారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. వారి సంక్షేమానికి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. వక్ఫ్‌బోర్డు భూములు



అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముస్లింల సంక్షేమానికి సంబంధించిన సలహాలు సూచనలు అందజేయాలని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు ఫారూఖ్ షుబ్లి, పాల్గొన్నారు.

విస్సన్నపేటలో ఎంఎల్‌ఎ పర్యటన

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేటలో తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు సోమవారం పర్యటించారు. ముందుగా విస్సన్నపేటలో నూతనంగా 30 పడకల అవిన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించారు. స్థానిక పలు సమస్యలను పరిశీలించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌కు స్థానిక ఏడవ వార్డులోని పాత పోలీస్ స్టేషన్ సందు రోడ్డు నుండి వికాస్ టెక్నో స్కూల్ మీదుగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ వరకు బీటి రోడ్ నిర్మించాలని డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని స్థానిక టిడిపి నేత అనుమోలు శివబాజీ విజ్ఞప్తి చేశారు.



నగరంలో రివర్ ఎలక్ట్రిక్ వాహన షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎలక్ట్రానిక్ స్కూటర్లు తయారీలో అగ్రగామిగా ఉన్న రివర్ తొలి షోరూం నగరంలోని ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ వద్ద నూతన షోరూమ్‌ను సోమవారం ప్రారంభించినట్లు మేనేజింగ్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. విజయవాడలో మూడో షోరూం ప్రారంభించినట్లు తెలిపారు. 2026 నాటికి 100కి పైగా నగరాల్లో తమ షోరూం ప్రారంభించాలనేది లక్ష్యం అని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఇండీ రివర్ వెహికల్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ద్విచక్ర వాహనం ధర 1,42,999లు ఎక్స్ షోరూం ధర నిర్ణయించినట్లు తెలిపారు. వినియోగ దారుల కోసం బుకింగ్స్ ప్రారంభించామని హెల్త్ యూనివర్సిటీ వద్ద గల షోరూంలో సంప్రదించవచని తెలిపారు.



దుర్గమ్మ హుండీల ఆదాయం రూ.3.70 కోట్లు

ప్రజా శక్తి -విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై వేంచేసి వున్న దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, హుండీల లెక్కింపు సోమవారం నిర్వహించారు. మల్లిఖార్జున మహా మండపం 6వ అంతస్తులో యాత్రికులు సమర్పించిన కానుకలు, మొక్కుబడుల హుండీ లెక్కింపు సందర్భంగా 18 రోజులకు గానూ రూ.3,70,41,400 లు (మూడు కోట్ల, డెబ్బయి లక్షల, నలభై ఒక్క వేల,నాలుగు వందల రూపాయలు) నగదు రూపంలో, 501 గ్రాముల బంగారం, 6,948 గ్రాముల వెండి రూపంలో లభించాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి వి.కె. శీనానాయక్ హుండీల లెక్కింపును పర్యవేక్షించారు. అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్. రంగారావు, దేవదాయ శాఖ సిబ్బంది, వన్‌టౌన్ పోలీసులు, ఎస్.పి.ఎఫ్ పోలీసులు హుండీల లెక్కింపులో పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి



ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : అంగన్వాడీ పిల్లలకు తల్లికివందనం, సంక్షేమపథకాలు అమలు చేయాలని, ఎస్ఆర్ఎస్ రద్దుచేయాలని, మినీవర్కర్ల జీఓఇవ్వాలని. రేషన్కార్డులివ్వాలని, వేతనాలు పెంచాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీలందరూ పేద కుటుంబాలకు చెందిన వారన్నారు. పేద గర్భిణీ బాలింతలు, చిన్న పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలందిస్తున్నారని కానీ అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు అయినందు వల్ల సంక్షేమపథకాలు అమలు చేయడంలేదన్నారు. మినీవర్కర్ల జీఓ ఇవ్వాలని, రేషన్కార్డులివ్వాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగలేదన్నారు. అంగన్వాడీలకు సంక్షేమపథకాలు అమలు చేయాలని సర్క్యులర్ జారీచేశారని కానీ ఏమి అమలు కావడం లేదన్నారు. 12 వేల లోపు ఆదాయం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు, తల్లికి వందనం అమలు చేస్తామని ప్రభుత్వం నిర్ణయించిందని, అంగన్వాడీ వర్కరు రూ 11,500, హెల్పర్, మినీ వర్కర్కు రూ. 7,000 గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నారని అన్నారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావుకు వినతిపత్రం అందజేశారు. సిఐటియు, నాయకులు బూర సుబ్రమణ్యం, సిహెచ్.జయరావు సంఘీభావం తెలిపిన ఈ ధర్నాలో అధ్యక్షురాలు ఎం.నిర్మల జ్యోతి, జిల్లా కార్యవర్గ సభ్యులు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మట్టి తవ్వుతున్న ప్రాంతాన్ని చూపిస్తున్న జడ్పిటిసి

లారీలతో మట్టి తోలకాలు నిజం కాదా !: వైసిపి

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో అన్ని చెరువుల్లో సాయంత్రం 5 గంటలు దాటితే ఒక్క ట్రాక్టర్‌తోనైనా తోలరని అన్న స్థానిక ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావ్ ఇప్పుడు రాత్రుళ్ళు లారీలకు మీ పర్మిషన్‌తో తోలుతున్నారా ప్రజలకు తెలపండి అని గన్నవరం జడ్పిటిసి ఎలిజబెత్ రాణి ప్రశ్నించారు. ఆమె వీరపనేనిగూడెం చెరువులో జరుగుతున్న అక్రమ తవ్వకాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గతంలో మాజీ ఎంఎల్ఎ వల్లభనేని వంశీ మోహన్ టైంలో మట్టి తోలుకుంటే కోట్లు రూపాయలు దుర్వినియోగం చేశారని అన్నారు. సోమవారం వీరపనేనిగుడెం గ్రామంలో 18 రోజుల నుండి ములకళమ్మ చెరువులో రాత్రి పగలు లారీకి రూ.7వేలు ట్రాక్టర్లకురు 600లకు అమ్ముతున్నారని గ్రామస్తులు తెలిపారన్నారు. రైతుల చెలలో కన్నా ఇటుక బట్టీలకు వేల ట్రాక్టర్ల మట్టి పొలం లీజుకు తీసుకొని అనేక చోట్లా నిల్వచేశారన్నారు. పది రోజుల క్రితం ముస్తాబాద గ్రామంలో ట్రాక్టర్ ప్రమాదంలో బిసి కులానికి చెందిన సూరంపల్లి గజ్జల వెంకటేశ్వరరావు మృతికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు.



సాఫ్ట్‌బాల్ ప్రోత్సాహానికి కొడాలి నాని విరాళం

ప్రజాశక్తి - అవనిగడ్డ :

జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు కొడాలి వెంకటేశ్వరరావు (నాని) తన సోదరులు కొడాలి కిషోర్ కొడాలి నాగమల్లి జ్ఞాపకార్థం రూ.20వేల విలువైన సాఫ్ట్‌బాల్ స్లగ్గర్లు, గ్లౌజులు, బంతులను విరాళంగా అందజేశారు ఈ సామాగ్రిని అవనిగడ్డలో టిడిపి కార్యాలయం వద్ద దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసి యేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గరికపాటి మారుతికి అందజేశారు. ఈ సందర్భంగా సాఫ్ట్‌బాల్ అభివృద్ధికి సహకరించిన దాతలకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలకు మారుతి కృతజ్ఞతలు తెలిపారు.

సచివాలయ ఉద్యోగులకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) :

జిఓ నంబర్ 5ను సవరించి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు న్యాయం చేయాలని గ్రామ వార్డు, సచివాలయ ఉద్యోగుల సంఘ జెఎసి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు, సచివాలయ ఉద్యోగుల జెఎసి అధ్యక్షులు పి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల బదిలీలకు సంబంధించి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఎంఎస్ నెంబర్ 5లో సొంత మండలం పరిగణనలోకి తీసుకోక పోవడం వలన తాము చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ కార్యదర్శులు ఎవరైతే 5 సంవత్సరాలు పూర్తి చేసి ఉన్నారో వారిని ఉన్న మున్సిపల్ పరిధిలో గల ఒక వార్డు నుంచి వేరే వార్డుకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. బదిలీలను అమలు చేసేందుకు పనిచేస్తున్న ఉద్యోగుల సీనియారిటీ జాబితా బహిరంగంగా ప్రచురించాలన్నారు. తామంతా ఐదు సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్నామని, పదోన్నతికి అర్హత సాధించామని, ప్రతి క్యాటగిరీకి సంబంధించిన పదోన్నతి చానల్‌ను ప్రకటించాలన్నారు. ఇందుకోసం సరైన మార్గదర్శకాలను విడుదల చేయాలన్నారు. బదిలీల ప్రక్రియ అమలుపరిచే ముందే తమకు రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు, 9 నెలల బకాయిలు చెల్లించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వాటిలో కమిటీ సభ్యులు పి.ప్రవీణ్, సుబ్రహ్మణ్యం అబ్దుల్ ఆరిఫ్ ఎ.శివరామకృష్ణ, అశోక్ కుమార్, ఎస్.కె మేహ బూబా జయశ్రీ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న జెఎసి నాయకులు

పంట బోదు సమస్య పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు :

మండలంలోని చంద్రాల శివారు సింగలూరు గ్రామంలో మంచినీటి చెరువుకు వచ్చే పంట బోదు సమస్యను పరిష్కరించాలని కోరుతూ మచిలీపట్నంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందజేశారు. పురాతన కాలం నుండి ఆ పంట బోదు ద్వారా వచ్చే నీటిని ప్రైవేటు మోదుగుండా వస్తుందని భూమి యజమాని అభ్యంతరం వ్యక్తం చేసి ఇబ్బందులకు పూరి చేస్తున్నారని గ్రామ ప్రముఖులు డాక్టర్ బండారు శ్యాం కుమార్ జిల్లా అధికారులకు వివరించారు. 75 సంవత్సరాలుగా పంట కాలువ నుండి ఆ పంట బోదు ద్వారా తమ గ్రామానికి మంచినీరు చేరతాయని దానిని ఇంతవరకు అడ్డుకొని వారు ఇప్పుడు అడ్డుకోవడం న్యాయం కాదని తెలిపారు. కావున ఆ బోదు సమస్యను పరిష్కరించి గ్రామస్తులకు గతంలో మాదిరిగా ఆబోదు ద్వారా మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ చంద్రాల సర్పంచ్ కాళిశెట్టి అర్జునరావు, బండారుశ్యాం కుమార్, మాచర్ల రమణయ్య, కోట నాగేశ్వరరావు, ఆకురాతి హనుమంతరావు, తుమ్మలచర్ల లక్ష్మణరావు గ్రామస్తులు పాల్గొన్నారు.



సమస్యను అధికారులకు వినరిస్తున్న దృశ్యం



అక్రమంగా తరలిపోతున్న మట్టి

ప్రజాశక్తి - నందివాడ :

మండలంలోని ఇలపర్రు పంచాయతీ లక్ష్మీనరసింహాపురం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి బుడమేరు కరకట్టను తవ్వేస్తూ అక్రమంగా మట్టిని ఆక్వా చెరువులకు గట్లు వేసేందుకు తరలిస్తున్నారు. కూటమినేతల కనుసనల్లో జరుగుతున్న మట్టి దోపిడీపై అధికారులకు ఫిర్యాదు చేసిన అటువైపు కన్నెత్తి చూడకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. బుడమేరు ఆధునీకరణ పేరుతో ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ, కొందరి నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాలకు మట్టిని అక్రమ మార్గంలో తరలి స్తున్నారు. ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మట్టి దోపిడీని అడ్డు కోవాలని, లేదంటే భవిష్యత్తులో వరదలు సంభవిస్తే నష్టపోవాల్సి వస్తుందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ఫణికుమార్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - ఘంటసాల :

ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామంలో ఇటీవల మరణించిన ఆత్కూరి ఫణికుమార్ కుటుం బాన్ని సోమవారం అవనిగడ్డ ఎంఎల్ఎ మండలి బుద్ధప్రసాద్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అకాల మరణం చెందిన ఫణికుమార్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతో పాటు తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఘంటసాల మండల టీడీపీ అధ్యక్షులు తుమ్మల చౌదరీబాబు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), అచ్చంపాలెం సర్పంచ్ గాజుల శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఉపసర్పంచ్ శీలం శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకష్ణ, ముదిరాజ్ యువత పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే పెద్దలదే బాధ్యత

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :

ప్రస్తుతం జరుగుతున్న రహదారి ప్రమాదాలలో అత్యధిక శాతం మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరుగుతున్నాయని పోలీసులు గుర్తించారు. కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాలమేరకు బందరు డిఎస్పి సిహెచ్.రాజా ఆధ్వర్యంలో మైనర్లు వాహనాల వినియోగం గురించి సోమవారం మచిలీపట్నంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మోటారు వాహనాల చట్టం-2019 ప్రకారం మైనర్లకు వాహనాలు ఇచ్చిన పేరెంట్స్/గార్డియన్స్‌కు శిక్షలు అమలవుతాయని ట్రాఫిక్ పోలీసులు వివరిస్తున్నారు. వాహన యజమాని లేదా బాలుడి సంరక్షకుడు (గార్డియన్)పై నేర బాధ్యత వేసేలా ఇది పరిగణించబడుతుందన్నారు. ఆ నేరం యజమాని లేదా సంరక్షకుని అనుమతితోనే జరిగిందిగా భావిస్తారన్నారు. ఈ నేరానికి పేరెంట్స్/గార్డియన్స్‌కు మూడు సంవత్సరాల వరకు శిక్ష, రూ.25వేలు వరకు జరిమానాతో పాటు ఆ వాహన రిజిస్ట్రేషన్‌ను 12 నెలలపాటు రద్దు చేస్తారన్నారు. మైనర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ 25 ఏళ్ళ వయస్సు వరకు ఇవ్వరన్నారు. స్కూల్/కాలేజ్ యజమాన్యం మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహనా సదస్సులు నిర్వహించాలని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.



వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

జగన్‌పై బుచ్చయ్య వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - అవనిగడ్డ : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై టిడిపి సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన అసత్య అసభ్యకరమైన వ్యాఖ్యలను వైసిపి యువనేత బడే గౌతమ్ ఖండించారు. సోమవారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ప్రజాభిప్రాయాన్ని గౌరవించాల్సిన స్థాయిలో ఉన్న వ్యక్తి నుంచి ఇలాంటి వ్యక్తిగత దోషాలు చేయడం ఆందోళనకరమన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రి మానసిక స్థితి లేని వ్యక్తిగా చాటి చెప్పడం జగన్ తల నరకవచ్చు అంటూ మాట్లాడడం అసలు జీవించే హక్కు లేదు అనటం ఆయనపై అసత్య ఆరోపణలు చేయటం బుచ్చయ్య చౌదరి అనాగరికతకు నిదర్శనం అన్నారు. విమర్శించాలంటే విధానాలను విమర్శించాలి కానీ వ్యక్తిని కాదని తెలంగాణలో మారిన పరిస్థితులు టిడిపి నేతలకు ఉత్సాహాన్ని ఇస్తే దాన్ని ప్రజాస్వామ్య వ్యతిరేకంగా వాడుకోవటం తగదని ప్రజలే నిజమైన తీర్పును ఇస్తారని అన్నారు.

ఆటోను ఢీకొన్న కారు

ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - వత్సవాయి : కారు అదుపుతప్పి ఆటోని ఢీకొట్టడంతో ఆటలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని మక్కపేట గ్రామంలో ఈ సంఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.... పోలంపల్లి నుండి జగ్గయ్యపేటకు ప్రయాణీకులను ఎక్కించుకుని వెళ్తున్న ఆటో డ్రైవర్ ఉప్పల బాలకృష్ణ మక్కపేట సమీపంలోకి వచ్చాడు. ఎదురుగా వస్తున్న కారు అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న చిట్యాల గ్రామానికి చెందిన కొదమల శాంతి కుమారి, ప్రవీణ్, ఆటో డ్రైవర్ బాలకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. శాంతి కుమారుని విజయవాడ తరలించారు. ఎస్సై ఉమామహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

16 ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ : సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి కమిషనర్, అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) డాక్టర్ డి చంద్రశేఖర్ ఆదేశించారు. విజయవాడ నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కారర్క్రమంలో 16 ఫిర్యాదులను స్వీకరించారు. చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి. సత్యకుమారి,పి సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కన్న బిడ్డలను కడతేర్చిన తండ్రి అరెస్టు

ప్రజాశక్తి - మైలవరం : భార్యపై అనుమానంతో ఇద్దరు కన్న బిడ్డలను కడతేర్చిన తండ్రిని పోలీసులు అరెస్టు చేశారు. తాను చనిపోతున్నానని లేఖ రాసి అందరినీ నమ్మించే ప్రయత్నం చేసి చివరకు కటకటాల పాలయ్యాడు. ఎన్‌టిఆర్ జిల్లా మైలవరంలో ఈనెల 12న వెలుగుచూసిన ఇద్దరు చిన్నారుల అనుమానాస్పద మతి ఘటనపై సిఐ దాడి చంద్రశేఖర్ కథనం ఇలా ఉంది. మైలవరంనకు చెందిన వేములమడ రవిశంకర్ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఇంటి నుంచి పారిపోయాడు. కొన్నాళ్లకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన చంద్రికను ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే ఆమెపై అనుమానంతో వివాహానికి ముందు, తర్వాత కూడా తరచూ గొడవ పడుతుండేవాడు. వీరికి లక్ష్మీ హిరణ్య (9), లీలా సాయి (7) ఉన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల భార్య చంద్రిక కువైట్ దేశం వెళ్లి పనిచేస్తుండేది. భార్య విదేశాల్లో ఉండగా, పిల్లల్ని తానే పెంచుతున్నాడు. స్థానికంగా ఓ హోటల్లో పనిచేస్తున్నాడు. తన పట్ల భార్య నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, తనను తల్లిదండ్రుల నుంచి వేరుగా ఉంచే ప్రయత్నం చేసిందని, అసలు పిల్లలు తనకు కలిగారా లేదా అన్న అనుమానంతో కక్ష పెంచుకున్నాడు. భార్య ఇటీవల బెహ్రెయిన్ వెళ్లిన తర్వాత పిల్లలను సంపాలనుకున్నాడు. పురుగులు మందు కొనుగోలు చేసి ఈనెల 7వ తేదీ రాత్రి పిల్లలతో తాగించేందుకు ప్రయత్నించాడు. కానీ కుదరకపోవడంతో 8వ తేదీన



రవిశంకర్ కుటుంబం (ఫైల్ ఫోటో)

ముందుగా కుమారుడిని చీరతో ఉరివేసి చంపాడు. కుమార్తెను దిండుతో ఊపిరాడకుండా చేసి చంపాడు. ఇద్దరినీ ఒకే గదిలో మంచంపై పడుకోబెట్టాడు. అందరినీ తప్పుదోవ పట్టించేవిధంగా సూసైడ్ నోట్ రాసి అందరికీ కనిపించేలా ఉంచాడు. ఇంటికి తాళం వేసి మైలవరం నుంచి ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్దకు వెళ్లి అక్కడే రాత్రి వరకు ఉండి తాను పనిచేసే హోటల్ యజమానికి ఫోన్ చేసి పిల్లలను చంపి తాను చచ్చిపోతున్నానని చెప్పాడు. కానీ అక్కడ నుండి విశాఖపట్నం వెళ్లి ఓ హోటల్లో పనిచేస్తూ రైల్వేస్టేషన్లో తలదాచుకుంటున్నాడు. ఈనెల 12న మైలవరం తిరువూరు రోడ్లో ఓ ఇంటి నుండి దుర్వాసన వస్తోందని పోలీసులకు సమాచారం అందింది. సంఘటనా



చిన్నారుల హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న సిఐ దాడి చంద్రశేఖర్; చిత్రంలో నిందితుడు రవిశంకర్ (ముసుగు వ్యక్తి)

ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇద్దరు చిన్నారులు మంచంపై విగత జీవులుగా పడి ఉన్నారు. రవిశంకర్ రాసిన రెండు పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రవిశంకర్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. రవిశంకర్ ఫోన్ చివరి సిగ్నల్ ఇబ్రహీంపట్నంలో కష్ణానది వద్ద వచ్చింది. దీంతో అతని కోసం ఎసిపి వై ప్రసాద్‌రావు నేతత్వంలో సీఐ దాడి చంద్రశేఖర్, మైలవరం, జి కొండూరు, రెడ్డిగూడెం ఎస్ఐలు నాలుగు బృందాలుగా ఏర్పడి ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది సాయంతో నదిలో రెండు రోజులపాటు గాలించినా ఆచూకీ లభించలేదు. అతడు బతికే ఉంటాడనే అనుమానంతో పోలీసులు నిఘా ఉంచారు. బెహ్రెయిన్ నుండి వచ్చిన భార్య చంద్రిక... పిల్లలకు అంత్యక్రియలు నిర్వహించి మళ్లీ విదేశాలకు వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో నిందితుడు రవిశంకర్ ఆదివారం మైలవరం వచ్చినట్లు సమాచారం రావడంతో పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచారు.

సంక్షిప్త వార్తలు

సిపి కార్యాలయంలో 66 ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కార్యాలయంలో డిసిపి ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. బాధితుల నుండి మొత్తం 66 ఫిర్యాదులను స్వీకరించారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి తెలంగాణ రాష్ట్రం కోడవంచ గ్రామానికి చెందిన వెంగళ శ్రీనివాస్ మమతా దంపతులు రూ.10,016, హైదరాబాదు మూసాపేట ప్రాంతానికి చెందిన గట్టు భూమిక నైనా శ్రీ రూ.5 వేల విరాళంగా అందించారు. ఈ మేరకు నగదును ఆలయ డైరెక్టర్ బెజవాడ శ్రీనివాస్ చేతులు మీదుగా ఆలయ సిబ్బందికి అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేష వస్త్రాలతో ప్రసాదాలతో సత్కరించారు.

26న ఆలయ భూముల కౌలు వేలం

ప్రజాశక్తి - వత్సవాయి : మండలంలోని భీమవరం గ్రామంలోని 11.53 ఎకరాల వ్యవసాయ భూమికి ఈనెల 26న కౌలు వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ సిహెచ్ హరి దుర్గా నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. రాజగోపాల స్వామి ఆలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనేందుకు ముందుగా రూ.10 వేలు డిపాజిట్ కింద చెల్లించాల్సి ఉంటుందన్నారు.

పేకాడుతున్న ఏగుడురు అరెస్టు

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసి రూ.34 వేల నదుగు, నాలుగు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వెంకటప్పయ్య గార్డెన్‌లో ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పెనుగంచిప్రోలు ఎస్సై ఎమ్మెస్ కే అర్జున్, వత్సవాయి ఎస్ఐ పి ఉమామహేశ్వరరావు సిబ్బందితో కలిసి దాడి చేశారు. నిందితులపై కేసు నమోదు చేశారు.

ఉపాధి పనుల డబ్బులు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు : ఉపాధి పనుల డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వామకుంట్ల సచివాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం అధికారికి వినతిపత్రం అందజేశారు. తమకు మూడు నెలల నుండి ఉపాధి పనుల డబ్బులు రావటం లేదని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సాంబారు వెంకటేశ్వర్లు, సభ్యులు రంగయ్య పాల్గొన్నారు.

బిసి హాస్టల్‌ను పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - వత్సవాయి : స్థానిక మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బీసీ హాస్టల్‌ను సోమవారం ఎంపిడిఒ జి.నితిన్ పరిశీలించారు. హాస్టల్‌కు మరమ్మత్తుల చేయాలని, సిబ్బంది, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్యకు స్థానికులు చేసిన విజ్ఞప్తి మేరకు ఎంపిడిఒ ఈ హాస్టల్‌ను సందర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయ పరిపాలనాధికారి రాంబాబు పాల్గొన్నారు.

మలబార్ గోల్డ్ 400వ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అతి పెద్ద రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్..తమ 400వ షోరూం నోయిడాలో ప్రారంభించినట్లు మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మైలురాయిని దాటడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందులో పాలుపంచుకున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60 కొత్త షోరూమ్‌లు, తయారీ యూనిట్లను స్థాపించడం, రూ.78 వేల కోట్ల టర్నోవర్ను సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వద్ధిని పెంచడానికి రూ.5 వేల కోట్లకుపైగా పెట్టుబడి పెట్టడం కోసం ఒక సమగ్ర వ్యాపార వ్యూహాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.

వార్డు సచివాలయ ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట మున్సిపల్ పరిధిలోని సచివాలయ ఉద్యోగులు సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతరం జగ్గయ్యపేట మండల డిప్యూటీ తహాశీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. జీవో నెంబర్ 5ను సవరించి పట్టణాల్లో సొంత వార్డు కాకుండా, సచివాలయం టు సచివాలయం బదిలీకి అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో పట్టణంలోని14 వార్డు సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ సమావేశం

ప్రజాశక్తి జగ్గయ్యపేట : జూలై 7న జరిగే ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం ఏర్పాట్లపై మండలంలోని బలుసుపాడు గ్రామంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు సోమవారం సమావేశమయ్యారు. ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయడంతోపాటు అనుబంధ సంఘాల కమిటీల ఏర్పాటుపై దీనిలో చర్చించారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందిన పట్టణంలోని కూర్మాల రాధాకష్ణ, జిడుగు లక్ష్మీపతిలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య సోదరులు సోమవారం అందజేశారు. కూర్మాల రాధాకష్ణకు రూ.46,150, జిడుగు లక్ష్మీపతికి రూ.30 వేల చెక్కులను ఎంఎల్ఎ నివాసంలో ఆయన సోదరులు శ్రీరాం ధనుంజయ్, చిన్నబాబు అందజేశారు. అలాగే ఇటీవల ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన మండలంలోని అనుమంచిపల్లి గ్రామానికి చెందిన నిగిడాల నరసింహారావుకు రూ.2.25 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ యానాల గోపీచంద్, గింజుపల్లి రమేష్, మేక వెంకటేశ్వర్లు, ఏలూరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివద్ధికి ఎంఎల్ఎ వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నియోజకవర్గంలోని ప్రసిద్ధ దేవాలయాల అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వ టెంపుల్ టూరిజం, కేంద్ర ప్రభుత్వ ప్రసాదం స్కీముల ద్వారా చర్యలు తీసుకోవాలని కోరుతూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి సోమవారం ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య వినతిపత్రం అందజేశారు. పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, ముక్త్యేశ్వరపురం శ్రీ కోటిలింగ హరిహర మహా క్షేత్రం, వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలను అభివద్ధి చేయాలని మంత్రి ఆనంను విజయవాడలో ఎంపి కేశినేని శివనాథ్ కలిసి ఎంఎల్ఎ తాతయ్య వినతిపత్రం అందజేశారు.

తల్లులందరికీ తల్లికి వందనం ఇవ్వాలి : వెలంపల్లి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : రాష్ట్రంలోని విద్యార్థుల తల్లులందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయాలని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పెజ్జోనిపేట లోగల నవజీవన్ బాల భవన్‌లో సోమవారం ఆయన విద్యా ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎన్టీఆర్ జిల్లా నాయకులు పోలిమెట్ల శరత్, నాగేళ్ల సంగీత బాబు, మదిరి స్వామి వివేకానంద పాల్గొన్నారు

వైసిపి గ్రామ కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని వైసిపి గ్రామ కమిటీల ఎన్నికలను పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు వైసిపి జిల్లా కార్యదర్శి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ తెలిపారు. మండల నూతన అధ్యక్షునిగా వెంకటరెడ్డి నియామకంతో పార్టీ మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి జోగి రమేష్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆదివారం అన్నేరావుపేట గ్రామ కమిటీ ఎన్నిక శెట్టపల్లి రాంబాబు, ఎంపిటిసి సభ్యురాలు మాధవీలత ఆధ్వర్యాన జరిగిందని తెలిపారు. గ్రామ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

శిక్షణతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశవ్యాప్తంగా రోడ్డుప్రమాదాలు 4 లక్షలు దాటాయని, గత ఏడాది లక్షా 68 వేల మంది రహదారి ప్రమాదాల్లో మతిచెందారని, సరైన అవగాహన, శిక్షణతోనే ప్రమాదాలు నివారించే వీలుందని ఆలిండియా మోటార్ ట్రాన్స్ పోర్టు కాంగ్రెస్ సౌత్ జోన్ ఉపాధ్యక్షులు వై.వి.ఈశ్వరరావు అన్నారు. సోమవారం విజయవాడలోని గోరా నాస్తిక కేంద్రంలో జరిగిన సమ భావన మిత్రమండలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నుపాటి వజీర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం, మిత్రమండలి గౌరవ అధ్యక్షులు టి. శోభనాద్రి, ఉపాధ్యక్షులు డా.గుమ్మా సాంబశివరావు పాల్గొన్నారు.

189 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ : అర్జీల పరిష్కారంలో నాణ్యతకు, సంతృప్తి స్థాయికి ప్రాధాన్యమివ్వాలని, అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోనని పునరావతం కాకుండా అర్జీలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి 189 అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మహేశ్వరరావు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.